News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :211 | ఖమ్మం | సోమవారం , సెప్టెంబర్ 16, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఒక్క ఎకరానూ ఎండిపోనివ్వం

- వారంలో పాలేరు ప్రధాన కాలువ మరమ్మతులు పూర్తి
- కేంద్ర సాయానికి ఎదురుచూడకుండా పనులు
- మీడియాతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



అకాల వర్షాలు, వరదలకు రాష్ట్రంలో తెగిన కాలువలు, చెరువుల పునరుద్ధరణ వేగవంతంగా జరుగుతోం దని, వాటి కింద ఒక్క ఎకరా కూడా ఎండిపోనివ్వబోమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు, రైతులు ఇబ్బందులు పడకుండా సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గ సభ్యులు క్షణం తీరికలేకుండా పనిచేస్తున్నారన్నారు. నాగార్జునసాగర్ నుంచి ఖమ్మం జిల్లా పాలేరు జలాశయానికి వెళ్లే ఎడమ ప్రధాన కాలువ, బ్రాంచి కాలువలు పలు చోట్ల తెగిపోగా.. నీటిపారుదల శాఖ వాటి మరమ్మతులను ప్రారంభించింది. ఆ పనుల్లో వేగం పెంచేందుకు మంత్రి ఆదివారం క్షేత్రస్థాయి

వివరాలు 2లో..



# ఫైనల్స్ గెలుస్తాం

- 2029లో రాహుల్‌ను ప్రధానిని చేస్తాం
- గత ఎన్నికలు సెమీఫైనల్స్ మాత్రమే
- కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరి జోలికీ పోరు
- మా మంచితనాన్ని చేతకానితనంగా తీసుకోవద్దు
- బీసీ కులగణన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు
- రాబోయే పంట నుంచి సన్న వడ్లకు రూ.500 బోనస్
- పీసీసీ అధ్యక్షుడి బాధ్యతల స్వీకరణ సభలో సీఎం రేవంత్



"మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు సెమీఫైనల్స్ మాత్రమే.. 2029లో ఫైనల్స్ ఉన్నాయి... వాటిలో విజయం సాధించి ఎర్రకోటపై మువ్వన్నెల జెండా ఎగరేయాలి. రాహుల్ గాంధీని ప్రధానిని చేసినప్పుడే ఫైనల్స్ గెలిచినట్లు" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 2029లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 15 స్థానాలు కాంగ్రెస్ సాధిస్తేనే ఫైనల్స్ గెలిచినట్టని.. అప్పటివరకు పార్టీ శ్రేణులెవరూ విశ్రమించొద్దని పిలుపునిచ్చారు. ఆదివారం గాంధీభవన్‌లో మహేశ్‌కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్షుడిగా పదవీబాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. "2004, 2009లో కాంగ్రెస్, 2014, 2018లో భారాస నెగ్గాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లోనూ రెండోసారి గెలిచి పదేళ్ల పాటు నిరంతరాయంగా కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది. నిన్న, మొన్న వారొకరు, వీరొకరు మోపయ్యారు. వాళ్లో, వాళ్ల అనుచరులో మన కార్యకర్తలపై కేసులు పెట్టాలనో.. దాడులు చేస్తామనో ప్రయత్నం చేస్తున్నారు. మనింటికి వస్తామని చెప్పారు. కానీ మనోళ్లే వాళ్లింటికి పోయారు. అంతా అయ్యాక చెపుతున్నారు తన్నారని... మా కార్యకర్తలను రా చూద్దాం అని ఎందుకు పిలిచారు..? శాంతిభద్రతలను కాపాడాలని నేను పోలీసులకు చెప్పాను. కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరి జోలికీ పోరు.. వారి జోలికి ఎవరైనా వస్తే ఊరుకునేది లేదు. మా మంచితనాన్ని చేతకానితనం అనుకుంటే సహించేది లేదని చెప్పదలుచుకున్నా.

**మహేశ్‌కుమార్ గౌడ్‌పై పూర్తి విశ్వాసం ఉంది**

పీసీసీ అధ్యక్షుడిగా సౌమ్యుడు మహేశ్‌కుమార్ గౌడ్ వచ్చారు. నాకు ఆయనపై సంపూర్ణ విశ్వాసం ఉంది. మహేశ్ వెనుక నేనున్నాను. ఇప్పటివరకూ జరిగిన ఎన్నికలు నాయకులకు సంబంధించినవి. పార్టీ అధ్యక్షుడిగా

వివరాలు 2లో..

## అమెరికాలో కాల్పుల కలకలం.. డొనాల్డ్ ట్రంప్ సురక్షితం



ఫ్లోరిడా: అమెరికా లో మరోసారి కాల్పుల కలకలం చోటుచేసుకుంది. రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు సమీపంలో కాల్పులు జరిగాయి. ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లోని తన గోల్ఫ్ కోర్టులో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తుపాకీతో సంచరించాడు. దీంతో ఆ వ్యక్తిపై సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరిపారు. అక్కడి కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ఘటనతో ట్రంప్‌ను సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు సీక్రెట్ సర్వీస్ అధికారులు పేర్కొన్నారు. ట్రంప్‌నకు గోల్ఫ్ ఆడే అలవాటు ఉంది. అప్పుడప్పుడు ఉదయం నుంచి మధ్యాహ్న భోజనానికి ముందు వరకు

వివరాలు 2లో..

## రెండు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తా..

### కేజ్రీవాల్ సంచలన ప్రకటన



- రెండ్రోజుల్లో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా: అరవింద్ కేజ్రీవాల్ సంచలన ప్రకటన
- ఈ ఉదయం పార్టీ హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించిన కేజ్రీవాల్
- పార్టీ కార్యకర్తలు, నాయకులకు ధన్యవాదాలు
- హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల ప్రచారంపై పార్టీ నేతలతో చర్చ
- ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడుగుతానని, తాను నిజాయతీపరుడినైతే ఓట్లు వేస్తారన్న కేజ్రీవాల్

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డి ఎంత గగ్గోలు పెట్టినా నా అంత ఎత్తుకు ఎదగలేరు

- రేవంత్ మాట్లాడేవన్నీ అబద్ధాలేనన్న హరీశ్ రావు
- నేను ఎక్కడా దాక్కోలేదు... నీ గుండెల్లోనే ఉన్నా అంటూ ఘాటు వ్యాఖ్యలు
- రుణమాఫీపై చర్చకు సిద్ధమా? అని సవాల్

వివరాలు 2లో..



## పరిపాలన మీకు మాత్రమే తెలుసని అనుకోవద్దు

### కేటీఆర్ పై పొన్నం ప్రభాకర్ విమర్శలు



- కరీంనగర్ లో గణేశ్ నిమజ్జనం
- మానకొండూరు చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం
- శాంతిభద్రతలు ఉండరాదని కేటీఆర్ కోరుకుంటున్నారా అంటూ ఫైర్
- గత పదేళ్లలో ఏం జరిగిందో మాకు తెలియదా అంటూ వ్యాఖ్యలు

వివరాలు 2లో..

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ శాంతిభద్రతల పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో, మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో శాంతిభద్రతలు ఉండకూడదని కేటీఆర్ కోరుకుంటున్నారా? అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఏం జరిగిందో మాకు తెలియదా?

## మేం అధికారంలోకి వస్తే..గంటలోపే మద్యపాన నిషేధం ఎత్తివేస్తా

- అధికారంలోకి వచ్చాక గంటలోపల బీహార్ లో మద్యపాన నిషేధం ఎత్తివేస్తాం.. ప్రశాంత్ కిశోర్
- తేజస్వీ యాదవ్ యాత్రపై వ్యంగ్యంగా స్పందించిన పీకే
- తొమ్మిదో తరగతి ఫెయిలైన లీడర్ బీహార్ అభివృద్ధి గురించి మాట్లాడుతున్నాడని సెటైర్
- ఆర్జేడీ, జేడీయూ రెండూ బీహార్ ను ముంచేశాయని వ్యాఖ్య



బీహార్ లో మద్యనిషేధం అవస రంలేదని, తాము అధికారం లోకి వచ్చిన గంటలోపల నిషేధం ఎత్తివేస్తామని జన సురాజ్ పార్టీ అధ్యక్షుడు, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ హామీ ఇచ్చారు. అక్టోబర్ 2న జన

వివరాలు 2లో..

## జెత్వానీ అక్రమ అరెస్టు కేసులో.. ముగ్గురు ఐపీఎస్‌లపై వేటు



- సీతారామాంజనేయులు, కాంతిరాణా తాతా, విశాల్ గున్ని సస్పెన్షన్
- నటి అరెస్టుకు నాటి సీఎంవోలోనే వ్యూహరచన
- ఎఫ్ఐఆర్‌కు ముందే, అరెస్టుకు ఆదేశించిన పీఎస్ఆర్
- విమాన టికెట్లు కొని ముంబయి పంపిన కాంతిరాణా
- దర్యాప్తులో ప్రాథమిక సూత్రాలను విస్మరించిన గున్ని
- డీజీపీ సమగ్ర నివేదిక
- ఒకే కేసులో ముగ్గురు ఐపీఎస్‌ల సస్పెన్షన్ రాష్ట్ర చరిత్రలో తొలిసారి

వివరాలు 2లో..

## ఒకేసారి ఆరు వందేభారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోదీ



- ఝార్ఖండ్ లో పర్యటించిన ప్రధాని మోదీ
- టాటానగర్-పాట్నా వందేభారత్ రైలుకు టాటా నగర్ లో ప్రారంభోత్సవం
- అదే సమయంలో మిగతా ఐదు రైళ్లకు వర్చువల్ గా ప్రారంభోత్సవం

ప్రధాని నరేంద్ర మోదీ ఒకేసారి 6 వందేభారత్ రైళ్లను ప్రారంభించారు. మోదీ నేడు ఝార్ఖండ్ లోని టాటా నగర్ జంక్షన్ రైల్వే స్టేషన్ టాటానగర్-పాట్నా వందేభారత్ రైలును ప్రారంభించారు. అదే సమయంలో మరో ఐదు రైళ్లను కూడా

వివరాలు 2లో..



## ఆక్రమణల అంతుచూస్తాం

- చెరువులు, కాలువలపై అక్రమ నిర్మాణాల తొలగింపునకు ప్రత్యేక చట్టం
- తెలంగాణలోని హైడ్రా తరహాలో రాష్ట్రంలోనూ వ్యవస్థ
- బుడమేరు వరదలకు వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం

వివరాలు 2లో..

చెరువులు, వరద కాలువల్లో ఆక్రమణల తొలగింపునకు తెలంగాణలోని హైడ్రా తరహాలో రాష్ట్రంలోనూ ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైతే కొత్త చట్టం తీసుకొస్తామని పురపాలక, పట్టణాభివృద్ధి

# ఫైనల్స్ గెలుస్తాం

- మొదటి పేజీ తరువాయి

పూర్తి సమయాన్ని కేటాయించే వారిని నియమించాలని సోనియాకు చెప్పాను. బలహీన వర్గాలకు సముచిత స్థానం ఇవ్వాలని మహేశ్‌కుమార్‌గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా ఖర్గే, సోనియా నియమించారు. ప్రభుత్వ కార్యక్రమాలను పీసీసీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఇకనుంచి జరగబోయే సర్పంచి, ఎంపీటీసీ, జడ్పీటీసీ, జడ్పీ ఎన్నికలు కార్యకర్తలకు సంబంధించినవి. వారిని గెలిపించడానికి పీసీసీతో సమన్వయంతో పనిచేస్తాం. నేతలందరం స్థానిక ఎన్నికల కోసం ఎక్కువగా కష్టపడతాం. రాబోయే మూడు నాలుగు నెలల్లో బీసీ కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తాం. వాటిలో కార్యకర్తలను గెలిపించాల్సిన బాధ్యత మా నాయకులపై ఉంది.

### హరీశ్‌రావు ఎక్కడ?

ఇచ్చిన మాట ప్రకారం 23 లక్షల మంది రైతులకు రూ.18 వేల కోట్లను వేసి వారి కళ్లల్లో ఆనందాన్ని చూశాం. రాజీనామా చేస్తానన్న హరీశ్‌రావు ఎక్కడ? నేను రుణమాఫీ చేసిన రైతుల వివరాలు పంపిస్తా. ఆయన రాజీనామా చేయాలి. రూ.2 లక్షలకు పైగా బాకీ ఉన్న రైతులు పైనున్న సొమ్మును వెంటనే బ్యాంకులో చెల్లిస్తే ప్రభుత్వం మాఫీ చేస్తుంది. వచ్చే పంట నుంచి సన్నవడ్లకు రూ.500 చొప్పున బోనస్ ఇచ్చి ఆదుకునే ప్రభుత్వం మాది.

### మరో 35 వేల కొలువులు

ఈ ఏడాది ఆఖరులోగా మరో 35 వేల ఉద్యోగాలు ఇస్తాం. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోగా 65 వేల ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం మాది తప్ప దేశంలో ఇంకొకటి లేదు. 35 వేల మంది టీచర్లను బదిలీ చేసి 19 వేల మంది టీచర్లకు ప్రమోషన్లు ఇచ్చిన ఘనత మా సర్కారుది. పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశానికి ఒక్క బంగారు పతకం కూడా రాలేదంటే దేశానికి అవమానం కాదా అని మోదీని అడుగుతున్నా. తెలంగాణ రాష్ట్రమంత ఉన్న దక్షిణ కొరియా 16 పతకాలు సాధించింది. తెలంగాణలో కూడా ఇలాగే స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుచేసి 2028 ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధిస్తాం. హైదరాబాద్ విమానాశ్రయాన్ని వై.ఎస్. నిర్మిస్తే నగరానికి అంతర్జాతీయ ఖ్యాతి వచ్చింది. దీన్ని విశ్వనగరంగా మార్చేందుకు కృషి చేస్తున్నాం. సైబరాబాద్‌ను చంద్రబాబు, వై.ఎస్.లు నిర్మించారు. అధునాతన ఫ్యూచర్ సిటీ నిర్మించే బాధ్యతను మేం తీసుకున్నాం.

### అధికారంలోకి రాగానే రెండు గ్యారంటీల అమలు

మేం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మొదటి రెండు గ్యారంటీలను అమలు చేశాం. ఇప్పటివరకు 85 కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచి పేదలకు వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తూ పేదల ఇళ్లలో వెలుగులు నింపుతున్నాం. రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించి మహిళలను ఆదుకుంటున్నాం. ఇచ్చిన మాట ప్రకారం పంద్రాగస్టులోగా రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతుల కళ్లల్లో ఆనందం చూశాం. కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు ఊడగొడితే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల పాదయాత్రలో చెప్పాం. వాళ్ల ఉద్యోగాలు ఊడగొట్టి మాకు అధికారం ఇచ్చిన మూణ్నెల్లలోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం. నిరుద్యోగుల్లో నైపుణ్యం పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఆక్రమణల అంతుచూస్తాం

- మొదటి పేజీ తరువాయి

శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ పాలనలో జల వనరులను ఆక్రమించి.. భారీగా చేపట్టిన నిర్మాణాలతో వరద నీరు నివాస ప్రాంతాలను ముంచెత్తుతోందని అన్నారు. ఆక్రమ నిర్మాణాల తొలగింపుతోనే భవిష్యత్తులో విజయవాడ తరహా విపత్తులు రాష్ట్రంలో పునరావృతం కావని స్పష్టం చేశారు. ఈ తరహా ఆక్రమణల విషయంలో ఏ పార్టీకి చెందిన వారైనా ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. పేదలకు చెందిన నిర్మాణాల విషయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశాకే తొలగిస్తామని చెప్పారు. బుడమేరు వరదలు మానవ తప్పిదం కాదని.. గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని కుండబద్దలు కొట్టారు. విజయవాడలో వరదలపై ప్రభుత్వం తీసుకున్న సహాయ చర్యలు, భవిష్యత్తు కార్యాచరణపై 'ఈనాడు-ఈటీవీ' ఇంటర్వ్యూలో మంత్రి నారాయణ పలు విషయాలు వెల్లడించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

### కొందరి స్వార్థంతోనే తీవ్ర నష్టం

కొందరు స్వార్థంతో నీటి వనరులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాల కారణంగా లక్షలాది మంది ప్రజలు వరదలతో తీవ్రంగా నష్టపోతున్నారు. దీన్ని ఉపేక్షించేది లేదు. విజయవాడలో ముంపు సమస్య తలెత్తకుండా తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన వరదనీటి ప్రవాహ ప్రాజెక్టు పనులను ఆ తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. అక్రమ నిర్మాణాలకు లైసెన్సులిచ్చి.. ప్రోత్సహించింది. ఇకపై ఆక్రమణలకు సంబంధించి పట్టణ ప్రణాళిక అధికారుల్ని బాధ్యుల్ని చేయబోతున్నాం. పట్టణ ప్రణాళిక విభాగంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా అధ్యయనం కోసం అధికారులను 15 రాష్ట్రాలకు పంపాం. వారి నివేదిక వచ్చాక కొత్త నిర్మాణాలకు అనుమతులపై మరింత సమర్థ విధానాన్ని అమలు చేస్తాం.

### విజయవాడలో 3 రోడ్లకు 40 గండ్లు కొట్టాల్సి వచ్చింది

బుడమేరు పొంగటంతో విజయవాడలో మూడు రోడ్లకు దాదాపు 40 చోట్ల గండ్లు కొట్టి, ముంపు నీటిని పంపింగ్ చేసి బయటకు పంపాం. ప్రస్తుతం సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో 6 లక్షల మంది నిరాశ్రయులవ్వగా, 12 లక్షల మందికి ఆహారం అందించాం. ప్రభుత్వం బియ్యం, ఇతర నిత్యావసరాలు సరఫరా చేశాక, ఆహార పంపిణీని నిలిపి వేయాలని ప్రజలే చెప్పటంతో ఆపాం. పేదల నుంచి మళ్లీ విజ్ఞప్తులు రావటంతో పునఃప్రారంభించాలని నిర్ణయించాం.

### మాపై కోపంతో బుడమేరు కాలువ పనుల్ని విస్మరించారు

బుడమేరు వరద కాలువ అభివృద్ధికి తెదేపా ప్రభుత్వ హయాంలో టెండర్లు పిలిస్తే, ఆ తరువాత వచ్చిన వైకాపా సర్కారు మాపై కోపంతో వాటిని విస్మరించింది. అదే విజయవాడకు శాపమైంది. ప్రస్తుత ఎన్డీయే కూటమి ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఆ పనుల్ని పూర్తి చేస్తుంది. గుంటూరులో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ పనుల పూర్తికి, నెల్లూరులో ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నాం.

### టీడీఆర్ బాండ్ల కుంభకోణం వెనుక ఎవరున్నా చర్యలు తప్పవు

టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై అధికారుల కమిటీ, అవినీతి నిరోధక శాఖ ఇచ్చే నివేదికలపై తదుపరి చర్యలు తీసుకుంటున్నాం. కుంభకోణంలో గత ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల భాగస్వామ్యంపై విచారించి, ముఖ్యమంత్రితో చర్చించాక నిర్ణయం తీసుకుంటాం. ఈ తరహా అవకతవకలు పునరావృతం కాకుండా ప్రత్యేక సాఫ్ట్‌వేర్ తీసుకొస్తున్నాం.

# జెత్వానీ అక్రమ అరెస్టు కేసులో.. ముగ్గురు ఐపీఎస్‌లపై వేటు

ముంబయికి చెందిన సినీ నటి కాదంబరీ జెత్వానీ అక్రమ అరెస్టు వ్యవహారంలో ముగ్గురు జగన్ భక్త ఐపీఎస్ అధికారులపై వేటు పడింది. నాటి ఇంటెలిజెన్స్ డీజీ పి.సీతారామాంజనేయులు, విజయవాడ పోలీస్ కమిషనర్ కాంతిరాణా తాతా, డిప్యూటీ పోలీస్ కమిషనర్ విశాల్ గున్నిలను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. గత ప్రభుత్వంలో 'ముఖ్య'నేతకు సన్నిహితుడైన పారిశ్రామికవేత్తను కాపాడేందుకు ఒక మహిళను, ఆమె కుటుంబాన్ని అక్రమ కేసులో ఇరికించి, అడ్డగోలుగా వ్యవహరించిన పాపానికి ఫలితమిది. ఒకే కేసులో ముగ్గురు ఐపీఎస్ అధికారులు ఒకేసారి సస్పెండ్ కావడం రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిసారి. నటి అరెస్టుకు ముఖ్యమంత్రి కార్యాలయంలోనే కుట్రకు పథక రచన చేసినట్లు తేలింది. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో ఈ ముగ్గురు ఐపీఎస్‌లు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని, అధికార దుర్వినియోగంతో పాటు తీవ్ర దుష్ప్రవర్తనకు పాల్పడ్డారని డీజీపీ ద్వారకా తిరుమలరావు ప్రభుత్వానికి సమగ్ర నివేదిక ఇచ్చారు. ఈ కేసులో సాక్షులు, సహచరులను ప్రభావితం చేయగల సామర్థ్యమున్న వీరు.. ఆధారాలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారని, అందులో భాగంగా ముంబయికి కూడా వెళ్లారని పేర్కొన్నారు. డీజీపీ నివేదికను పరిగణనలోకి తీసుకొని, ముగ్గురిని సస్పెండ్ చేస్తూ సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదివారం వేర్వేరు ఉత్తర్వులిచ్చారు. ప్రభుత్వ అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లొద్దని ఆదేశించారు. డీజీపీ నివేదికలోని కీలకాంశాలివీ..

### కేసు లేకుండానే అరెస్టుకు ఆదేశం

విజయవాడ సీపీ కాంతిరాణా తాతా, డీసీపీ విశాల్ గున్నిలను 2024 జనవరి 31న నాటి ఇంటెలిజెన్స్ డీజీ సీతారామాంజనేయులు సీఎంవోకు పిలిచి మాట్లాడారు. ముంబయికి చెందిన సినీ నటి కాదంబరి నరేంద్రకుమార్ జెత్వానీని అరెస్టు చేయాలని చెప్పారు. అప్పటికి ఆమెపై ఎలాంటి కేసూ లేదు. ఫిబ్రవరి 2న ఉదయం 6.30కు ఆమెపై కేసు నమోదైనట్లు రికార్డులు సూచిస్తున్నాయి. అంటే కేసు నమోదుకు ముందే, ఆమె అరెస్టుకు పీఎస్ఆర్ ఆదేశాలిచ్చినట్లు స్పష్టమవుతోంది. ఆయన తన హోదా, అధికారాన్ని ఉపయోగించి, అసంపూర్తి సమాచారం ఆధారంగా కేసు నడిపించడం, పరిశీలన లేకుండానే దర్యాప్తును వేగవంతం చేయడంలో కీలకపాత్ర పోషించారు. ఇది కుమ్మక్కు, అధికార దుర్వినియోగమే. విధి నిర్వహణలో తీవ్ర దుష్ప్రవర్తనకు పాల్పడ్డారు.

### ముందుగానే విమాన టికెట్ల బుక్

డీజీ చెప్పిన నోటిమాటతో నాటి సీపీ కాంతిరాణా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారు. కాదంబరి అరెస్టుకు ఆదేశించడంతో పాటు ఎఫ్ఐఆర్ నమోదుకు ఒకరోజు ముందే విమాన టికెట్లు బుక్ చేయించడంలో కాంతిరాణా పాత్ర ఉంది. కేసు విచారణను పర్యవేక్షించడంలో ఘోరంగా విఫలమయ్యారు.

# పరిపాలన మీకు మాత్రమే తెలుసని అనుకోవద్దు

- మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో శాంతిభద్రతలపై ఏంచేయాలో మాకు తెలుసు... పరిపాలనా సామర్థ్యం మీకు మాత్రమే ఉందని అనుకోవద్దు... మీకంటే మెరుగ్గా పాలించే సత్తా మాకుంది అని స్పష్టం చేశారు. హైదరాబాదులో గణేశ్ మహా నిమజ్జనానికి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని, సంతృప్తికర వాతావరణంలో నిమజ్జనం చేయడానికి తగిన ఏర్పాట్లు చేశామని చెప్పారు. నిమజ్జనం రోజున సచివాలయం కూడా పూర్తి స్థాయిలో పనిచేస్తుందని తెలిపారు. గతంలో నిమజ్జనం రోజున సచివాలయం మూతపడేదని, నిమజ్జనం వేళ బీఆర్ఎస్ వాళ్ల గురించి మాట్లాడడం కూడా అనవసరం అని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఏదైనా ఉంటే... గణేశ్ నిమజ్జనం తర్వాత చూసుకుందామని విపక్షాలకు తేల్చి చెప్పారు. 18వ తేదీ వరకు రాజకీయ వ్యాఖ్యలకు దూరంగా ఉందా మని

పిలుపునిచ్చారు. గణేశ్ నిమజ్జనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని, అప్పటివరకు సంయమనంతో ఉందామని అన్నారు. (సెప్టెంబరు 16) కరీంనగర్ లో గణేశ్ నిమజ్జనం నేపథ్యంలో, మానకొండూరు చెరువు వద్ద ఏర్పాట్లను మంత్రి పొన్నం ప్రభాకర్ నేడు పరిశీలించారు. ఈ సందర్భంగానే ఆయన పైవ్యాఖ్యలు చేశారు.

# ఒక్క ఎకరానూ ఎండిపోనివ్వం

- మొదటి పేజీ తరువాయి

పరిశీలన చేపట్టారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరిన ఆయన సూర్యాపేట జిల్లా నడిగూడెం, హుజూర్‌నగర్, చిల్కూరు మండలాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ పనుల వద్ద, హెలికాప్టర్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.

### మునుపెన్నడూ చూడనంత నష్టం

"రాష్ట్రంలో గత నెల 31 నుంచి సెప్టెంబరు 2 వరకు భారీ వరదలు పోటెత్తాయి. వివిధ జిల్లాల్లో మునుపెన్నడూ లేనంత నష్టం చోటుచేసుకుంది. పాలేరు జలాశయ మట్టం అమాంతం పెరిగింది. ఎడమ ప్రధాన కాలువ నీటి సామర్థ్యం 96,795 క్యూసెక్కులైతే ఒక్కసారిగా 1.97 లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది. దీంతో ఈ కాలువ రెండు చోట్ల కొట్టుకుపోయింది. నడిగూడెం మండలం కాగితం రామచంద్రాపురం సమీపంలో 132 కి.మీ. వద్ద కట్ట తెగింది. కాలువలో బెడ్, లైనింగ్ తీవ్రంగా దెబ్బతింది. కట్టపై నుంచి నీళ్లు పొర్లి భారీగా కోతకు గురైంది. పంట పొలాల్లో ఇసుక మేటలు వేసింది. వీటి మరమ్మతులకు రూ.2 కోట్లు మంజూరు చేశాం. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోనూ 133.5 కి.మీ. వద్ద గండిపడింది. ఈ కాలువ తెగిపోవడంతో 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు నిలిచిపోయింది. వారంలో పనులను పూర్తిచేస్తాం. ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా కాపాడతాం. హుజూర్‌నగర్ మండలం కరక్కాయలగూడెం సమీపంలోని ముక్త్యాల బ్రాంచి కాలువ కింద వివిధ మండలాల్లో లక్ష ఎకరాలవరకు ఆయకట్టు ఉంది. ఈ కాలువకు పడిన గండి పూడ్చివేత పనులు కొనసాగుతున్నాయి. మూడు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాను.

### ట్రాక్టరుపై ప్రయాణించి పరిశీలన

సాగర్ బ్రాంచి కాలువపై గోతులు ఏర్పడటంతో మంత్రి ట్రాక్టరుపై ప్రయాణించి పనులు పరిశీలించారు. చిల్కూరు మండలం ఆర్లగూడెం గ్రామం సమీపంలోని రెడ్లకుంట గండి వద్ద పనుల తీరును చూశారు. ఈ సందర్భంగా రైతులు మంత్రిని కలిసి తమకు జరిగిన నష్టాన్ని వివరించారు. పనులను త్వరితగతిన పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఏమాత్రం ఆందోళన చెందాల్సిన అవసరంలేదని వారికి భరోసా కల్పించారు.

### మరమ్మతులకు రూ.483 కోట్లు

రాష్ట్రవ్యాప్తంగా 773 చెరువులు, కాలువలు తెగిపోయాయి. వాటి శాశ్వత మరమ్మతులకు రూ.483 కోట్లు అవసరమని అంచనా వేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాం. కేంద్రం నుంచి సాయం వచ్చే వరకు ఆగడం లేదు. రాష్ట్ర ప్రభుత్వమే నిధులు కేటాయించి మరమ్మతులు పూర్తి చేస్తోంది. వరదలకు రాష్ట్రంలో రూ.10,300 కోట్ల నష్టం సంభవించింది. ఈ నష్టంపై కేంద్రానికి నివేదిక అందజేశాం. ఫ్లడ్‌లైట్ల వెలుతురులో 24 గంటల్లో పనులు నాణ్యంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించాం. పనుల సత్వర పూర్తికి టెండర్లు పిలిచే స్వేచ్ఛను నీటిపారుదల శాఖ ఇంజినీర్లకు ఇచ్చాం. ప్రకృతి వైపరీత్యాలు వస్తే ఇంత త్వరగా స్పందించి నష్టనివారణ చర్యలు చేపట్టిన ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ఏదీ లేదు" అని మంత్రి పేర్కొన్నారు.

## అమెరికాలో కాల్పుల కలకలం.. డొనాల్డ్ ట్రంప్ సురక్షితం

- మొదటి పేజీ తరువాయి

వెస్ట్ పామ్ బీచ్‌లోని తన గోల్ఫ్ కోర్టులో గడుపుతారు. ఎన్నికల ప్రచారం మగించుకొని ఫ్లోరిడా చేరుకున్న ఆయన.. ఆదివారం గోల్ఫ్ ఆడుతుండగా గోల్ఫ్ క్లబ్ వద్ద ఓ వ్యక్తి ఆయుధంతో సంచరించాడు. ఆ సమయంలో గోల్ఫ్ కోర్టును పాక్షికంగా మూసివేసి ఉంచారు. అనుమానితుడు కోర్టు కంచెలోకి ఆయుధాన్ని ఉంచడాన్ని గమనించి ఏజెంట్లు కాల్పులు జరిపినట్లు అధికారులు తెలిపారు. దీంతో సదరు వ్యక్తి ఓ ఎస్‌యూవీలో పారిపోయాడని, పోలీసులు వెంబడించి అతడిని పట్టుకున్నట్లు చెప్పారు. ఘటన ప్రాంతంలో ఏకే 47 మోడల్ వంటి తుపాకీని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. అయితే ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకొని ఈ కాల్పుల జరిగాయా? అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు సీక్రెట్ సర్వీస్ అధికారులు పేర్కొన్నారు.

## రెండు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తా..

- మొదటి పేజీ తరువాయి

మరో రెండ్రోజుల్లో ముఖ్యమంత్రి పదవికి రా జీనామా చేస్తానని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సంచలన ప్రకటన చేశారు. నిర్దోషిగా నిరూపించుకునేంత వరకు సీఎంగా ఉండనని అన్నా రు. అందుకే ప్రజాతీర్పు కోరతామని స్పష్టం చేశారు. నేను నిర్దోషినని నమ్మితే భారీగా ఓట్లు వేయండి అని ప్రజలకు పిలుపునిచ్చారు. తనను జైలుకు పంపి, ఆప్ లో చీలికలు తీసుకురావాలని ప్రయత్నించారని, తద్వారా ఢిల్లీ పీఠం చేజిక్కించుకోవాలని భావించారని వివరించారు. ఎన్ని కుట్రలు పన్నినా ఆప్ ను విచ్ఛిన్నం చేయలేకపోయారని తెలిపారు. జైలు నుంచి కూడా ప్రభుత్వాన్ని నడపవచ్చని సుప్రీంకోర్టు ఉత్తర్వులు నిరూపించాయని అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించాలనే ఇన్నాళ్లూ రాజీనామా చేయలేదని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. మహారాష్ట్రతో పాటు ఢిల్లీకి కూడా ఎన్నికలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ అయి దాదాపు ఆరు నెలల పాటు జైలులో ఉన్న ఆయన తాజాగా బెయిలుపై బయటకు వచ్చారు. ఈ ఉదయం ఆయన తొలిసారి పార్టీ కొత్త హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. అయితే, ఈ వ్యాఖ్యల పట్ల పార్టీలో అంతర్గతంగా చర్చ బయలుదేరడంతో ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ వివరణ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా కేజ్రీవాలే ఉండాలని పార్టీలో ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. అయితే, కేజ్రీవాల్ వ్యాఖ్యల వెనుక ఉద్దేశం ఏమిటంటే... నవంబరులో ఎన్నికలకు వెళ్లి సత్తా నిరూపించుకోవాలని ఆయన భావిస్తున్నారని భరద్వాజ్ వివరించారు. ప్రజలు కేజ్రీవాల్ నిజాయతీపరుడు అని గుర్తిస్తే ఆప్ ఎన్నికల్లో గెలుస్తుందని, కేజ్రీవాల్ మరోసారి సీఎం అవుతారని స్పష్టం చేశారు.అంతకుముందు కేజ్రీవాల్ కార్యకర్తల సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నేను ప్రజల్లోకి వెళ్లి ఓటు వేయమని అడుగుతాను. నేను నిజాయతీపరుడిని అనుకుంటే ప్రజల నాకు ఓటేస్తారు. అప్పుడు నేను సీఎం సీటులో కూర్చుంటా. లేదంటే లేదు" అని కార్యకర్తలతో జరిగిన సమావేశంలో కేజ్రీవాల్ స్పష్టం చేశారు. మరో రెండ్రోజుల్లో సీఎం పదవికి తాను రాజీనామా చేస్తానని, తర్వాత పార్టీ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తుందని, ఆ తర్వాత సీఎం పేరును నిర్ణయిస్తుందని కేజ్రీవాల్ వివరించారు.

## ఒకేసారి ఆరు వందేభారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోదీ

- మొదటి పేజీ తరువాయి

వర్చువల్ విధానంలో ప్రారంభించారు. మిగతా ఐదు రైళ్లు... భాగల్ పూర్-దుమ్కా-హౌరా... బ్రహ్మపూర్-టాటానగర్... గయ-హౌరా... దేవగఢ్-వారణాసి... రూర్కెలా-హౌరా మార్గాల్లో నడుస్తాయి. తన పర్యటన సందర్భంగా మోదీ టాటా నగర్ రైల్వే స్టేషన్ వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. దాదాపు రూ.660 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. మోదీ టాటా నగర్ లో భారీ రోడ్ షోలో పాల్గొనాల్సి ఉన్నప్పటికీ, భారీ వర్షం కారణంగా ఆ రోడ్ షో రద్దయింది.

## మేం అధికారంలోకి వస్తే..గంటలోపే మద్యపాన నిషేధం ఎత్తివేస్తా

- మొదటి పేజీ తరువాయి

సురాజ్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదని, ఆ అవసరం కూడా లేదని ఆయన చెప్పారు. బీహార్ లో ప్రస్తుతం అధికారంలో ఉన్న జేడీయూతో పాటు ఆర్జేడీ కూడా రాష్ట్రాన్ని నాశనం చేశాయని ఆరోపించారు. ఆర్జేడీ లీడర్ తేజస్వీ యాదవ్ యాత్ర చేపట్టడంపై ప్రశాంత్ కిశోర్ వ్యంగ్యంగా స్పందించారు. కనీసం ఇలాగైనా ఆయన ఇల్లు వదిలి ప్రజల్లోకి రావడం సంతోషకరమని అన్నారు. తొమ్మిదో తరగతి కూడా పూర్తిచేయని వ్యక్తి రాష్ట్ర అభివృద్ధి గురించి మాట్లాడుతున్నాడని సెటైర్ వేశారు. తేజస్వీ యాదవ్ కు జీడీపీకి, జీడీపీ గ్రోత్ కు తేడా తెలియదని అన్నారు.బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిలో చేరినందుకు నితీశ్ కుమార్ ముకులిత హస్తాలతో క్షమాపణలు చెప్పారంటూ తేజస్వీ యాదవ్ చేసిన వ్యాఖ్యలపై ప్రశాంత్ కిశోర్ స్పందించారు. 'ఎవరు ఎవరికి ముకులిత హస్తాలతో క్షమాపణలు కోరారో తెలియదు కానీ నితీశ్, తేజస్వీ.. ఇద్దరూ బీహార్ కు నష్టం చేశారు' అని చెప్పారు. బీహార్ కు సీఎం కావాలని ఆశిస్తున్న తేజస్వీ యాదవ్ కు ఉన్న అర్హత ఏంటని ప్రశాంత్ కిశోర్ నిలదీశారు. మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ కుమారుడు కావడం తప్పితే తేజస్వీకి నాయకత్వం వహించేందుకు ఎలాంటి అర్హత లేదని కొట్టిపారేశారు.

## రేవంత్ రెడ్డి ఎంత గగ్గోలు పెట్టినా నా అంత ఎత్తుకు ఎదగలేరు

:బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి మాట్లాడేవన్నీ అబద్ధాలేనని అన్నారు. రేవంత్ రెడ్డి ఎంత గగ్గోలు పెట్టినా నా అంత ఎత్తుకు ఎదగలేరని వ్యంగ్యం ప్రదర్శించారు. నా గురించి రేవంత్ కు ఎందుకంత బాధ? ముందు ప్రజల ఇబ్బందులు తొలగించడంపై దృష్టి పెట్టాలి అని వ్యాఖ్యానించారు. ఎక్కడ దాక్కున్నావంటూ రేవంత్ మాట్లాడుతున్నారు... నేను ఎక్కడా దాక్కోలేదు, నీ గుండెల్లోనే ఉన్నా... రుణమాఫీపై నిన్ను అడుగడుగునా నిలదీస్తుంటా అని హరీశ్ రావు ఘాటుగా వ్యాఖ్యానించారు. మీ మెడలు వంచి సగం రుణమాఫీ చేయించాం... మొత్తం రుణమాఫీ పూర్తయ్యే వరకు మిమ్మల్ని వదిలిపెట్టేది లేదు అని స్పష్టం చేశారు. సీఎం సొంతూరు కొండారెడ్డిపల్లిలో రుణమాఫీ జరిగిందా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. 100 రోజుల్లో రుణమాఫీ అమలు చేస్తామన్నారు... రుణమాఫీపై చర్చకు సిద్ధమా? అని రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. అన్ని పంటలకు బోనస్ అని చెప్పి, అంతా బోగస్ చేశారు, అన్ని విధాలుగా రైతులను మోసం చేశారు అని విమర్శించారు.

## కూలిన మూడంతస్తుల భవనం... 10 మంది సజీవ సమాధి

:ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో తీవ్ర విషాదం నెలకొంది. మూడంతస్తుల భవనం కూలి ఆరుగురు చిన్నారులు సహా పదిమంది ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. స్థానిక జకీర్ కాలనీలో ఉన్న ఈ భవనం 50 ఏళ్ల నాటిది. శిథిల పరిస్థితుల్లో ఉన్న భవనం గత సాయంత్రం ఒక్కసారిగా కుప్పకూలింది. భవనం కింద ఓ డైరీ ఫామ్ నిర్వహిస్తున్నారు. ఈ ఘటనలో ఒక కుటుంబం మొత్తం సమాధి అయిపోయింది. కొన్ని పశువులు మృత్యువాత పడ్డాయి. సమాచారం అందుకున్న వెంటనే జాతీయ, రాష్ట్ర విపత్తు నిర్వహణ దళాలు, స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఒక పక్క వర్షం పడుతుండడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. స్థానిక వలంటీర్లు కూడా సహాయక చర్యల్లో పాలుపంచుకున్నారు. అర్ధరాత్రి 2 గంటల వరకు శిథిలాలు తొలగించగా, ఈ ఉదయం మళ్లీ ప్రారంభమయ్యాయి. కూలిన భవనం ఇరుకు ప్రదేశంలో ఉండడంతో బుల్డోజర్లు అక్కడి వెళ్లలేకపోతున్నాయని పోలీసులు తెలిపారు.

## రిమ్మర్స్ పాఠశాలలో భోజన వితరణ




**పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం సెప్టెంబర్ 15 సి కె న్యూస్:** గంగవరం మండలంలోని నడింపల్లి గ్రామంలో గల రూరల్ ఇండియా మెడికల్ అండ్ రిలీఫ్ సొసైటీ (రిమ్మర్స్) పాఠశాలలో పిల్లలకు భోజన వితరణ

గంగవరం మండలంలోని నడింపల్లి గ్రామంలో గల రూరల్ ఇండియా మెడికల్ అండ్ రిలీఫ్ సొసైటీ (రిమ్మర్స్) పాఠశాలలో పిల్లలకు పగడాల వాసుదేవరావు,పద్మ వీరి కుమార్తె పగడాల హన్సిక పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు అన్న వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు గాన కళాకారిణి ఎస్ సుకన్య పాల్గొన్నారు

## కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, బైరి విశ్వనాథన్ గౌడ్



**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 15:** యాదాద్రి, భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం రోజున సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి భైరి విశ్వనాథం గౌడ్ కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వనాథం గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని వారు భగవంతున్ని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు పాండురంగశాస్త్రి, బైరి విజయలక్ష్మి- విశ్వనాథం గౌడ్ ,నిహారిక - విష్ణు గౌడ్, మానస, అంజమ్మ, లక్ష్మీనర్సమ్మ, సన్విత, అన్వి, విహాన్ ,క్రాంతి కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం తప్పదు.

**ఎన్ కొత్తూరు గ్రామ సమస్యలు పరిష్కరించాలి.**

**ప్రగతిశీల మహిళా సంఘం ( పీ ఓ డబ్ల్యూ) చర్ల మండలం అధ్యక్షురాలు పూజారి సామ్రాజ్యం**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 15,** చర్ల మండలంలోని పెద్దమిడిసీలేరు పంచాయతీ పరిధిలో ఉన్న ఎన్ కొత్తూరు గ్రామ సమస్యలు పరిష్కరించాలని పీ ఓ డబ్ల్యూ ప్రగతిశీల మహిళా సంఘం చర్ల మండల అధ్యక్షురాలు పూజారి సామ్రాజ్యం ఆదివారం డిమాండ్ చేశారు. గ్రామంలో పంచాయతీ వారు నీరు అందించడంలో ఆలస్యం అయిన ప్రతీ సందర్భంలో ఈ గ్రామంలో ఉన్న మంచి నీటి బావి ఉన్నందున ప్రజలకు నీటి ఎద్దడ ఉండేది కాదని ఆమె తెలిపారు. కాలక్రమేనా ఈ బావిలో చెత్తాచెదారం వర్షపునీరు చేరి బావి మొత్తం మురికి మయమైపోయిందని అన్నారు. ఈ బావిని కూడిక తీయాలని మంచినీటి సౌకర్యాన్ని ప్రజలకు కల్పించాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్నా పాపానలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ అధికారులు నిధులు లేవని నిధులు వచ్చినప్పుడే చేస్తామని చెప్పడం సరైన పద్ధతి కాదు అని అన్నారు. అదేవిధంగా ఈ గ్రామంలో ఉన్న స్మశాన వాటికకు వెళ్లేదారిలో రోడ్డు లేని కారణంగా గుంతలు గుంతలుగా వర్షం వస్తే మోకాళ్ళబంటి బురద ఉంటుందని అట్టి సమస్యను కూడా తక్షణమే పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు కొండ కౌశిక్ ,కార్మిక సంఘం నాయకులు చెన్నం మోహన్, మహిళా సంఘం నాయకులు భాగ్యలక్ష్మి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ముస్లింలు కలిసి సాగించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని స్మరించుకుందాం.

- రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రం విడుదల.
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పిలుపు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 15,** భూస్వామ్య నిరంకుశ దోపిడీ అణిచివేతకు వ్యతిరేకంగా 1946 నుండి 51 వరకు హిందూ ముస్లింలు ఇతర ప్రజలు కలిసికట్టుగా చైతన్యయుతం గా సాగించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని సెప్టెంబర్ 17న స్మరించుకుందాం తెలంగాణ సాయుధ పోరాట చారిత్రాత్మకతను బిజెపి సంగ్ పరివారం వంటి వారు ముస్లింలకు వ్యతిరేకంగా హిందువులు జరిపిన పోరాటంగా వక్రీకరించటాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల కొత్తగూడెంలో హృద్ధ గర్ హాల్ లో సెప్టెంబర్ 17న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని రాష్ట్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సందర్భంగా



కరపత్రం అశోక్ నగర్ భద్రాచలంలోని పార్టీ కార్యాలయంలో విడుదల చేస్తూ రంగారెడ్డి మాట్లాడారు ఈ కార్యక్రమంలో కెచ్చల రంగారెడ్డి తో పాటు కేచ్చల కల్పన డివిజన్ నాయకులు సాయన్న, శివ, మహేశ్వరి, కుమారి ఫిరోజ్, కోటక్క షకీరా, కృష్ణవేనీ తదిలతరులు పాల్గొన్నారు

# మహా మేధావి మోక్షగుండం విశ్వేశరయ్య.

- ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 15,** ప్రఖ్యాత సివిల్ ఇంజినీర్ కీర్తి శేషులు మోక్షగుండం విశ్వేశరయ్య జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిఎం కార్యాలయ సమావేశ మందిరం నందు ఆదివారం మణుగూరు సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంజినీర్స్ డే కార్యక్రమం లో భాగంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ "మోక్షగుండం విశ్వేశరయ్య " చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ.. మనిషి తన మేధస్సులో నిక్షిప్తమై ఉండే అద్భుత ప్రతిభ పాటవాలను పూర్తి స్థాయిలో వినియోగించి ఎంతటి గొప్ప అధ్భుతాలు సృష్టించవచ్చు, తద్వారా ఎంతటి కీర్తి శిఖరాలకు చేరీ చరిత్ర పుటల్లో తనకంటూ ఓ విశిష్ట స్థానాన్ని పొందవచ్చని నిరూపించిన గొప్ప సాంకేతిక రంగ ఉద్ధండుడు కి. శే. మోక్షగుండం విశ్వేశరయ్య
తనకున్న సృజనాత్మక శక్తితో, తనదైన శైలిలో తన వంతు ఇంజినీరింగ్ ప్రతిభతో ఎన్నో నీటి పారుదల ప్రాజెక్టులను రూప కల్పన చేసి రైతాంగానికి ఎనలేని సేవలు అందించడమే కాక హైదరాబాద్ పత్తర్ ఘాట్, తిరుమల తిరుపతి దేవ స్థానానికి చెందిన ఘాట్ రోడ్, కర్నాటక కు చెందిన కృష్ణ సాగర్ ప్రాజెక్ట్, విద్యుత్ మరియు ఖనిజ వనరులకు సంబందించిన అనేక బహుళార్ధక ప్రాజెక్ట్ ల రూప కల్పన ఆయన దిశ నిర్దేశకత్వంలో రూపు దిద్దుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయం, దేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో సైతం భారీ నీటి పారుదల వ్యవస్థను రూపొందించడం లోనూ కీలక పాత్ర పోషించడం అయిన ప్రతిభకు తార్కాణం. తన 101 సంవత్సరాల జీవితంలో దాదాపు 80 సంవత్సరాలు దేశ సేవ కోసం అహర్నిశలు పని చేసిన అసమాన ప్రతిభాశాలి,భావి తరాలకు స్ఫూర్తి ప్రదాత అయిన కి. శే. మోక్షగుండం విశ్వేశరయ్య మన దేశానికి అందించిన అమూల్య సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం వారికి భారత రత్న వంటి ప్రతిష్టాత్మక పురస్కారం అందజేయటం మనందరికీ ఎంతో గర్వ కారణం. అంతటి మహా మేధావి, సివిల్ ఇంజినీర్లకు స్ఫూర్తి ప్రధాత అయిన కి.శే. మోక్షగుండం విశ్వేశరయ్య జన్మ దినోత్సవాన్ని కేవలం ఆనవాయితీగా నిర్వహించడంతో సరిపెట్టుపోకుండా ఆ మహనీయుని స్ఫూర్తితో మనమంతా రెట్టింపు ఉత్సాహంతో దేశ సేవకు, దేశ పురోభివృద్ధికి పునరంకితం కావాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఆర్.శ్రీనివాస్, ఏజిఎం(సివిల్) వెంకటేశ్వర్లు , పిఓ %-%పికేఓసి టి లక్ష్మీపతి గౌడ్ , ఏజెంట్ కొండాపురం పి. వీరభద్ర రావు , ప్రాజెక్ట్ ఇంజినీర్ వీర భద్రుడు, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ ,డిజిఎం (కేసిహెచ్పి) మధన్ నాయక్ , డిజిఎం (పర్చేస్) శ్రీనివాస మూర్తి , పర్యావరణ అధికారి జల శ్రీనివాస్ , సీనియర్ సెక్యూరిటీ అధికారి కట్ల శ్రీనివాస్, డివై.ఎస్ఈ(సివిల్) పాత్రుడు, ఈఈ(సివిల్) ప్రవీణ్ , పి ఏ టు జిఎం శ్రీరాంబాబు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం పాల్గొన్న భోగాల శ్రీనివాస్ రెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 15,** భద్రాచలం పట్టణంలోని గణేష్ ఉత్సవాలలో భాగంగా లంబడి కాలనీలో యూత్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగల శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా భోగాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... స్వామివారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం శుభసూచకమని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు రాస మల్ల రాము, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు...

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 15,** పాల్వంచ మండలం, కేశవాపురం - జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు ఆదివారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. మరియు అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములను స్వీకరించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు భక్తులకు అవసర క్యూలైన్స్, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను సిబ్బంది పర్యవేక్షించినారు.

**ఈ నెల 18 న దేవాలయంలో చండీహోమం**

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు "చండీహోమం" తేది: 18.09.2024, బుధవారం రోజున జరుపబడును. ఈ చండీహోమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యములు కలుగచేయును. ఆర్థిక బాధలు తొలగి, సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయి. ఈ చండీహోమంలో పాల్గొను భక్తులు ముందుగా కాని అదేరోజు గాని రూ.2516.00 చెల్లించి టికెట్ పొంది, మీ గోత్రనామములు నమోదు చేసుకోవలెను. చండీ హోమంలో పాల్గొన్న దంపతులకు శేష వస్త్రప్రసాదములతో పాటు ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేయబడును. ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారి పేర సంకల్పం చేసి హోమం చేయబడును. హోమంలో పాల్గొను భక్తులు సాంప్రదాయ దుస్తులు అనగా మగవారు ధోతి, కండువాను ధరించి, ఆడవారు చీర ధరించవలెను. పూర్తి వివరములకు ఫోన్ నెం. 6303408458 ల వారిని సంప్రదించగలరు అని కోరారు.

## యాదవ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 15,** గణపతి నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా జగదీష్ కాలనీ యాదవ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్. యాదవ సంఘం నాయకులు గోసుల శ్రీనివాస్. గొల్ల గణేష్ బాసిబోయిన నాగరాజు. మర్లపాటి శ్రీను. నరేష్. బిఆర్ఎస్ నాయకులు ఎస్.కె అబ్దుల్ ఖాదర్ ఆకోజు పృథ్వి. అయినాల రామకృష్ణ తదితరున్నారు

### యాదాద్రిలో సుదర్శన నారసింహ హెూమం

**సీకే న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) సెప్టెంబర్ 15**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి. దివ్యక్షేత్రంలో నిత్య సంద ర్శన నారసంహ హెూమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఆలయ మొదటి ప్రాకార మండపంలో విష్వక్సేనారాధన. పుణ్యా హవాచనం నిర్వహించి అగ్ని ప్రతిష్ఠ గావించారు. అనంతరం సుదర్శన నార సింహుడిని కొలుస్తూ 108 సుదర్శన శతకాలను పఠిస్తూ పూర్ణాహుతి జరిపారు. భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

# వాగుపై వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేసిన ఆ ప్రాంత రైతులు....

**సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య...**

**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో నుండి పటేల్ గూడెం పోయే రోడ్డు ముత్యాలమ్మ దగ్గర వాగుపై వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు ఆ ప్రాంత రైతులు వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించి వంతెన నిర్మాణం వెంటనే చేపడుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు దూడల రమేష్ గౌడ్, అన్ రెడ్డి రఘుపతి రెడ్డి, గాదె రాజిరెడ్డి ,మోత్కూరి ఐలయ్య, పాప కారి నరసింహారెడ్డి, దేవుని రాములు ,గాదే.సోమిరెడ్డి, మామిడాల అశోక్, అనంతుల సోమిరెడ్డి,గంధ మల్ల భుజంగరావు,నోముల ప్రభాకర్, అన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యం..

**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 15:** భారతీయ జనతా పార్టీ తోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొలను పాక గ్రామం సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చాక పేద మధ్యతరగతి ప్రజల కోసం దేశ ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాడన్నారు. రైతులకు పెట్టుబడి సాయం సంవత్సరానికి 6000 రూపాయలు బ్యాంకు ఖాతాల్లో వేస్తున్నారు. ఎరువులు, విత్తనాలకు సబ్సిడీ అందిస్తున్నారు. అదేవిధంగా పంట బీమా, పేద ప్రజల ఆరోగ్యం కోసం 5 లక్షల వరకు ఆయుష్మాన్ భారత్ కార్డులను అందిస్తున్నారు. ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నారు. . కరోనాతో ప్రపంచంలోని అన్ని దేశాలు ఆర్థిక మాధ్యంతో కొట్టుమిట్టాడుతుంటే మన దేశం మాత్రం ఆర్థిక పురోగతి సాధించి 5 స్థానంలో నిలిచిందన్నారు. అనంతరం పలువురికి బిజెపి సభ్యత్వ నమోదు కార్డులను అందించారు. ప్రపంచంలోనే ఎక్కువమంది సభ్యత్వాలు ఉన్న అతిపెద్ద పార్టీగా బిజెపి పార్టీ అవతరించిందన్నారు.బిజెపి సభ్యత్వ



నమోదులో ఇప్పటికే గిన్నిస్ బుక్ లోకి ఎక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీను, జిల్లా నాయకులు భోగ శ్రీనివాస్ , కుమ్మరిండ్ల లక్ష్మి, కామెటీ కారి కృష్ణ, తెరాల శంకర్, తండ ప్రశాంత్, సురేందర్ రెడ్డి, నాయకులు మాసాపేట రాజు మిట్టపల్లి భాస్కర్ గౌడ్, నేరెళ్ల రాజు,కృష్ణ హరి, ములుగు రాజు,అంకం రాజు ,వడ్డేపల్లి కిషన్, శంకర్ ,మధు ,సతీష్ గౌడ్, సోమిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ ,స్వామి, శ్రీను ,శ్రీకాంత్, పరశురాములు ,భాను ,అమరేందర్ రెడ్డి ,రవి, తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజి పేట గ్రామంలో పలు బాధిత కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు...గ్రామానికి చెందిన ఐలా కరుణాకర్ అనారోగ్యంతో మృతిచెందగా అతడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.అదే గ్రామానికి చెందిన తాజా మాజీ వార్డు సభ్యుడు పెండ్యాల సాయికుమార్ గుండె పోటుతో మృతి చెందగా అతడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.గ్రామానికి చెందిన ఐలా కుమార్ అనారోగ్యంతో బాధపడుతుండగా అతడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోని ధైర్యంగా ఉండాలని తెలిపారు.శారాజిపేట పేట గ్రామానికి చెందిన దూడల శ్రీను రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ధైర్యంగా ఉండాలన్నారు.

## గోల్యతండా లో ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం

- అధిక సంఖ్య లో హాజరైన భక్తులు
- హాజరైన బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్
- దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన కమిటీ సభ్యులు





**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,సెప్టెంబర్ 15,** గోల్యతండా యూత్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో గణ నాథుని కి శనివారం ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అన్న ప్రసాదం కార్యక్రమం బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ ప్రారంభించారు . ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విగ్రహ దాత మాలోత్ దిక్షీత్ నాయక్, మహా లడ్డు దాత భానోత్ పద్మ వంశీ, లక్కీ డ్రా బహుమతి ప్రదాత బోడ సక్కు రమేష్, అన్న ప్రసాదా నికి బియ్యం దాతలు బానోత్ బన్సీలాల్, పలుకురు రాధ కృష్ణమూర్తి, చిర్ర నరేష్ , బోడ పుల్సింగ్ బానోత్ అనిత రమేష్, మూడు శరణ్, కూరగాయల దాత ఇస్లావత్ సాయి, బొంతుల రమేష్, మండప డెకరేషన్ దాత బానోత్ సంధ్య బన్సీలాల్ లకు ఈ సందర్భంగా గోల్యతండా యూత్ గణేష్ కమిటీ దాత అందరికి గణ నాథుని కృప, ఆశీస్సులు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బోడ నిరోషా,గ్రామ యూత్ సభ్యులు బోడ ప్రసాద్, బోడ భద్రు, బానోత్ చందర్, మూడు శోభన్, బానోత్ కుమార్, బోడ సురేందర్,
గ్రామ పెద్దలు భూక్యా శ్రీను, మూడు సుందర్, బోడ రావుజీ, మూడ్ దస్రు, కమిటీ సభ్యులు మూడు మంగ్య నాయక్, భానోత్ బన్సీలాల్ , మూడు బాలు, భూక్యా నరేష్, బోడ రమేష్, భూక్యా రమేష్, మాలోత్ శోభన్, వాంకుడోత్ నవీన్, మాలోత్ మోహన్, భూక్యా సురేష్, మాలోత్ శ్రీధర్ నాయక్, మూడు హరిలాల్, బానోత్ శంకర్, బానోత్ వంశీ కృష్ణ, మూడు గణేష్,వాంకుడోత్ రమేష్, మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమనికి హాజరైన కోరం సురేందర్







**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,సెప్టెంబర్ 15,** టేకులపల్లి మండలం లొని చుక్కలబోడు, బేతంపూడి, తెలుగురు పలు గ్రామల్లోని సిద్ది విగ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాల లో భాగంగా శనివారం మండప ఆవరణం లో గణేష్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమనికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ ముఖ్య అతిథి గా పాల్గొని అన్న ప్రసాద కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో టేకులపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ ఐ పోగుల సురేష్, మండల కాంగ్రెస్ నాయకులు బోడ మంగిలాల్ నాయక్, ఈది గణేష్, భూక్య సర్దార్ నాయక్,లక్కినేని శ్యామ్,వై.బాబు,మురళి, సుదీప్ తదితరులు పాల్గొన్నారు

## యాదగిరిపల్లి లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలేరు ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య







**యాదగిరిగుట్ట సికే న్యూస్ (మధు ) సెప్టెంబర్ 15 :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లి లో పలు ఆలయాల్లో, వినాయకుడి మండపాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల,పట్టణ నాయకులు,యదగిరిపల్లి ప్రజలు ఉన్నారు..

## టి పి సి సి అధ్యక్షులుగా నూతనంగా ఎన్నుకోబడిన శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్







**సిక్ న్యూస్ యాదగిరిగుట్ట (మధు) సెప్టెంబర్ 15:** శాసనసభ్యులు.ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మరియు యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకలసుధాహేమెందర్ గౌడ్. మరియు యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు బందరపు బిక్షపతి గౌడ్,పట్టణ ఉప అధ్యక్షులు ముక్కర్ల వెంకటేష్ యాదవ్,,మండల నాయకులు పచ్చిమాట్ల మనోజ్ గౌడ్,,పట్టణ నాయకులు గుండ్లపల్లి లింగం గౌడ్.రమేష్ గాంధీ.గర్లు అందరూ కలసి మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ అధ్యక్షులు ప్రమాణ స్వీకారం లో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జాన శోభాయాత్ర





**సికే న్యూస్ మాడుగులపల్లి సెప్టెంబర్ 15:** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు గ్రామీణ ప్రాంత ప్రజల నడుమ ఐక్యతతోపాటు దైవభక్తుని పెంపొందించి ఆధ్యాత్మిక శోభనుతెస్తాయని యువజన కాంగ్రెస్ నాయకుడు గడ్డం పురుషో త్తంరెడ్డి-శ్వేత అన్నారు. మాడ్గుల పల్లిమండలం తోపుచర్ల గ్రామంలో ముత్యాలమ్మ గుడి వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద ఆదివారం లడ్డు, స్వామివారి వస్త్రలవేలంపాటనిర్వహించారు. వేలంపాటలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి,సోదరుడు,తోపుచర్లగ్రామపం చాయతీమాజీ సర్పంచ్ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, కుమార్తె అమెరికాలో ఉంటున్న జానంపల్లిలావణ్య -సంతోష్ రెడ్డి సెల్ ఫోన్ లో వేలంపాటలో పాల్గొని లడ్డును రూ 50 వేలకుదక్కించుకున్నారు. యువజన కాంగ్రెస్ నాయకుడు గడ్డం పురుషోత్తం రెడ్డి-శ్వేత దంపతులు రూ. 6వేలకు వస్త్రలను వేలంలో దక్కించుకున్నారు.అనంతరం గడ్డం పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జాన శోభాయాత్ర ను అంగరంగ వైభవంగా నిర్వహించి తోపుచర్ల గ్రామంలోని పెద్ద చెరువులో నిమజ్జానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కో అప్షన్ తాజా మాజీ సభ్యుడు షేక్ మౌలాలి, ఎంపిటిసి కత్తి కనకరెడ్డి, గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ మంగ యాదయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నిరంజన్, ఉత్సవ కమిటీ సభ్యులు బొడ్డు లింగయ్య బ్రదర్స్, ఏరెడ్ల నరేందర్ రెడ్డి, వంగాల యాదగిరిరెడ్డి, సకినాల యాదగిరి, నరేందర్, బోగోజు రామాచారి, శ్యామచారి, బ్రహ్మాచారి, నాగార్జునాచారి, నాగిళ్ళ లింగయ్య, రావి శివ,కేసాని వెంకన్న,కరసాని హనుమారెడ్డి, సంద్రాల సతీష్, కట్టా రణధీర్ రెడ్డి,వేముల రమేష్, రాచూరి వెంకన్న, అనిల్, కేసాని లక్ష్మయ్య, చంటి, మంగ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన జెఎస్ఆర్ సైన్యం ముఖ్య నాయకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 15,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలో గణేష్ నవరాత్రుల్లో భాగంగా ఓహెూ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన జె ఎస్ ఆర్ సైన్యం ముఖ్య నాయకులు మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించినారు జరుగుతున్న గణేష్ నవరాత్రులలో భాగంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది కార్యక్రమానికి శెట్టి రంగారావు ధన్యవాదాలు తెలియచేస్తూ అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలురోకటి సురేష్, రామిశెట్టి రాంబాబు, పాపిని జనార్ధన్,ఉత్సవ కమిటీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వంనమోదు కార్యక్రమం

మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల శేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి బూత్ అధ్యక్షుడు 200 సభ్యత్వాలు చేయాలని ఆత్మకూరు మండలంలో కనీసం 8000 సభ్యత్వాలు చేసి రాబోవు గ్రామపంచాయతీ ఎలక్షన్లో అందరూ పోటీ చేసే విధంగా తయారు కావాలని కోరినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర నాయకులు బొట్టు కృష్ణ జిల్లా స్పోక్స్ పర్సన్ బొబ్బల ఇంద్రారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారి సత్యనారాయణ మండల సభ్యత ప్రముఖ మేడి సాగర్ మండల కార్యదర్శి బబ్బూరి శివలింగం మండల ఉపాధ్యక్షులు బూడిది నరసింహ బూతు అధ్యక్షులు లోడి వెంకటయ్య రాగటి మచ్చ గిరి శెట్టిపల్లి కుమార్ కృష్ణారెడ్డి ఆకుల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంబంధాలు మెరుగుపడేందుకు ఉత్సవాలు దోహదపడతాయి.

- ప్రజలు సంతోషంగా నవరాత్రులు జరుపుకోవాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), సెప్టెంబర్ 15,** పండుగలు, ఉత్సవాలు ప్రజా సంబంధాలు మెరుగు పడేందుకు దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మంటపాన్ని సందర్శించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గణేష్ ఉత్సవాలు, దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు వల్ల ఆ ప్రాంత ప్రజల మద్య సంబంధాలు మెరుగు పడతాయన్నారు. పూర్వీకుల నుంచి వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోకుండా నేటితరం యువకులు రెట్టిపు స్థాయిలో తొమ్మిది రోజులపాటు ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆర్థిక వనరులను సమకూర్చుకొని ప్రజల్లో ఆద్యాత్మికతను నింపుతూ తద్వారా సమాజంలో శాంతికి దోహదపడుతున్న కమిటీల కృషి హర్షణీయమన్నారు. ప్రతి ఒక్కరు మన ప్రాంతాల సంస్కృతి, సాంప్రదాయాల ను కాపాడుకునేందుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వాసిరెడ్డి మురళి, నేరెళ్ల సమాఖ్య, పిడుగు శ్రీనివాస్, లగడపాటి రమేష్,గడ్డం ప్రభాకర్, బోయిన విజయకుమార్, యూసుఫ్, నేరెళ్ల రమేష్, సతీష్బ, అస్మద్ ఖాన్తు, సురేష్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో వున్న వారికి నేనున్నానంటూ స్పందించే వ్యక్తి పొంగులేటి.

- రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల.
- ఉల్వనూరు వరద బాధితులకు శ్రీనన్న సైన్యం ద్వారా 2 లక్షల నిత్యావసర వస్తువులు పంపిణీ



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), సెప్టెంబర్ 15,** ఎవరైనా ఆపదలో వున్నారని తెలిస్తే, నేనున్నాని స్పందించే వ్యక్తి - శక్తి మంత్రి పొంగులేటి అని డి సి ఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన పాల్వంచ మండలం పరిధిలోని ఉల్వనూరు ప్రాంతం పూర్తిగా దెబ్బతిన్నది. ఇట్టి విషయాన్నీ తెలుసుకున్న రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సుమారు 2 లక్షల విలువ గల నిత్యావసర వస్తువులు, దుస్తులు కాంగ్రెస్ నాయకులు ద్వారా పంపగా, ఆదివారం ఉల్వనూరు లో 63 మంది బాధితులకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పొంగులేటి పార్లమెంట్ సభ్యునిగా కాక ముందే ఆపదలో వున్నవారికి ఆపన్న హస్తం అందించేవారని, ఎంపీ గా, ఇప్పటి మంత్రి గా ప్రభుత్వం ద్వారా, వ్యక్తిగతంగా అనేక సేవలు అందిస్తున్నారన్నారు. ఉల్వనూరు బాధితులు 63 మందికి ఒక్కొక్కరికి 16,500 రూపాయలు చొప్పున వారి ఖాతాలకు కాంగ్రెస్ ప్రభుత్వం జమ చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం లోనే బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడటం లేదని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి, పొంగులేటికి రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్లు కంచర్ల చంద్రశేఖర్, బరిపటి వాసుదేవరావు, మాజి జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, పెద్ద బాబు, మండే హన్మంతరావు, భూక్యా రాంబాబు, గౌస్, బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, చీకటి కార్తీక్, యర్రంశెట్టి మధు, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, పాబోలు నాగేశ్వరరావు, దొప్పలపూడి సురేష్, చాంద్ పాషా, నల్లమల్ల సత్యం, రవి, వాసం మంగయ్య, ముగితే ముసలయ్య, అప్పారావు, మెలిగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు



**చేగుంట సెప్టెంబర్ 16 (సీ కే)** మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ గారు... మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బుడ్డ భాగ్యరాజ్ 'ఈద్ మిలాద్ ఉన్ నబీ' శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త జీవితం మానవాళికి ప్రేమ, సోదరభావం, ధర్మంపై స్ఫూర్తి కలిగిస్తోందన్నారు. తోటివారికి విశ్వాసం, నమ్మకం, సంరక్షణ, కరుణతో సేవ చేసినప్పుడే ప్రవక్త లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో శాంతి, సౌహార్దాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడుస్తూ ఆయన బోధనలను సార్థకం చేయాలని సూచించారు.

# గణపతి నవరాత్రి ఉత్సవ మండపాల్లో మంత్రి పొంగులేటి.

- పాల్వంచలో విస్తృత పర్యటన ఘన స్వాగతం పలికిన కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 15,**గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్వంచ పట్టణంలో విస్తృతంగా పర్యటించి, వినాయక మండపాలను సందర్శించారు. పాల్వంచ మార్కెట్ లో వర్తక సంఘం ఆధ్వర్యంలో, కే ఎస్ పి రోడ్ లో తాపీ సంఘం ఆధ్వర్యంలో, రాంనగర్ తూర్పు కాపు సంఘం ఆద్వర్యం లోని మండపాల్లో మంత్రి పొంగులేటి పూజలు చేసారు. ఆయా ప్రాంతాల్లో భక్తులు, మహిళలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కొత్వాల ఆధ్వర్యంలో పొంగులేటి ఘన స్వాగతం

పాల్వంచలో పర్యటించిన మంత్రి పొంగులేటి కి డి సి ఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ లో పొంగులేటికి స్వాగతం పలికిన అనంతరం కొత్వాల మంత్రిని శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట వారోత్సవ సభను జయప్రదం చేయండి.

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ.**



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా రేపు యాతాలకుంట్ల కోరస జోగయ్య పెంటమ్మ స్తూపం దగ్గరజరిగే తెలంగాణ వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు . భూమికోసం భుక్తి కోసం పీడత వర్గాలకు కోసం దున్నే వాడికి భూమి కావాలని సిపిఐ పార్టీ నాయకత్వం జరిగిన విరోచనం తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని అతి పోరాటాన్ని భావితరాలకు తెలియజేసేందుకు సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించబడుతున్నాయని అందులో భాగంగా రేపు యాతాలకుంట తల్లాడ లో జరిగే సాయుధ పోరాట సభల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుభాగం హేమంతరావు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు పాల్గొంటారని ఈ యొక్క సభలను జయప్రదం చేయాలని కోరారు.

# బాధితులకు న్యాయం జరిగేలా చూస్తా - చిట్యాల శ్వేత



**ఖమ్మం సెప్టెంబరు 15 సీ కే న్యూస్ :** మహిళల సమస్యలపై కమిషన్ లో చర్చించినానంతరం బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని , అందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలంగాణ రైతాంగ సాహిదా పోరాట ఎదురాలు , వీరనారి చిట్యాల ఐలమ్మ మనవరాలు , చిట్యాల ఐలమ్మ ఆశయ సాధన సమితి అధ్యక్షురాలు ఇటీవల తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమితులైన చిట్యాల శ్వేత తెలిపారు. ఆదివారం స్థానిక హోటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాలులో చిట్యాల శ్వేత ను వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తొలుత దివంగత మహనీయుల చిత్రపటాలకు , ఇటీవల మృతి చెందిన యువ శాస్త్రవేత్త నూనావత్ అశ్వని, తండ్రి మోతిలాల్ మృతి పట్ల నివాళులర్పించారు. అనంతరం ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ రెహనా బేగం , యుగం ఫౌండేషన్ చైర్మన్ , పిల్లల వైద్యులు కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ వారసురాలిగా శ్వేత మహిళల సమస్యల పట్ల సానుకూల వైఖరితో వారి సమస్యల సాధనకు కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా కమిషన్ సభ్యురాలు గా శ్వేతను నిర్మించడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చిట్యాల శ్వేత మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ వారసురాలిగా మాత్రమే కాకుండా ఒక మహిళగా తనపై బాధ్యత ఉందన్నారు. మహిళల సమస్యల అంశంలో రాగద్వేషాలకు అతీతంగా పనిచేస్తానన్నారు. కాగా ఐదుగురు వరద బాధితులకు ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో అతిథులు 25 కేజీల బియ్యం బస్తాలను అంద చేశారు. సమితి ఉపాధ్యక్షురాలు , ఆఫీస్ ఇన్చార్జి త్రివేణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, గౌరవ అధ్యక్షురాలు షేక్. నజిమ, ఈ కార్యక్రమంలో... వీరనారీమణుల ఆశా సాధన సమితి షేక్ నజీమా, జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్రబాయి, గౌరవ సలహాదారులు పుల్లూరు నాగయ్య, అధికార ప్రతినిధి బానోతు ఝాన్సీ, ప్రధాన కార్యదర్శి ఝాన్సి, సభ అధ్యక్షురాలు త్రివేణి, జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి, జిల్లా కార్యదర్శి స్పందన, ఉపాధ్యక్షురాలు కల్పన, జిల్లా సహాయ కార్యదర్శి జాన్ భి, జిల్లా నాయకురాలు రేణుక, శ్రీలత, భవాని, లలిత, ఉష, కళాకారుల బృందం కొమ్ము రమ, ఫక్రుద్దీన్, వీరన్న నాయక్ , పొదిల.సతీష్, రవీందర్ నాయక్, సత్యనారాయణ,అంజమ్మ, నాగమణి, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# మహా రుద్రాభిషేకం మంచి కార్యక్రమం

- కరపత్రాలు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 15:** హుజూర్ నగర్ నియోకవర్గ కేంద్రంలో నిర్వహించే మహా రుద్రాభిషేకం ఒక గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమం అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి ఉత్తమ్ చేతులమీదుగా మహా రుద్రాభిషేకం కరపత్రాలు, వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగ సాదువుల ఆద్వర్యంలో మట్టితో తయారు చేసిన శివ లింగానికి మహా రుద్రాభిషేకం, మహాభస్మాభిషేకం, లక్ష రుద్రాక్షల అభిషేకాలు నిర్వహించే కార్యక్రమం హుజూర్ నగర్ లో చేపట్టడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. నిర్వాహకులను అభినందించి కార్యక్రమానికి సహయ సహకారాలు అందిస్తామని, పాల్గొంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, మాహా రుద్రాభిషేకం నిర్వాహకులు గజ్జి ప్రభాకర్, ఓరుగంటి నాగేశ్వర్ రావు కీత మల్లికార్జున్, గుండా శ్రీను, కన్నెగుండ్ల అశోక్ కీతా సుధాకర్ ఎడ్ల విజయ్ కరపత్రాల దాతలు శ్రీకరి ట్రెడర్స్ చిట్యాల అమర్నాథ్ రెడ్డి గుండా ఫణి కుమారి లు పాల్గొన్నారు.

# గణపతి ప్రత్యేక పూజ లో పాల్గొన్న కోరం సురేందర్

- కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం
- ఇల్లందు లో పలు గ్రామ పంచాయతీ లో నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమ నికి హాజరైన కోరం సురేందర్



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిది, సెప్టెంబర్ 15,** ఆదివారం ఇల్లందు మండలం లోని సుభాష్ నగర్ , తిలక్ నగర్ విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ,స్టేషన్ బస్తీ ఏరియా లల్లో సిద్ధి విగ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్న ప్రసాదం కార్యక్రమానికి ముఖ్య అతిధి గా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ పాల్గొని ప్రత్యేక పూజా, అన్నప్రసాద కార్యక్రమాలు ప్రారంభించారు ఈ కార్యక్రమం లో మాధవ్,పింగళి హెూండా షోరూం నరేష్ కుమార్, రాంచందర్, జెమినీ, నాగేశ్వర్ రావు, ఆంజనేయులు, లక్ష్మణ్, బోడ మంగీలాల్ నాయక్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని. దర్శించుకున్న తీన్మార్ మల్లన్న



**సికే న్యూస్ యాదగిరిగుట్ట సెప్టెంబర్ 15:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని కుటుంబ సమేతంగా గ్రాడ్యుయేటెడ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదివారం దర్శించుకున్నారు ఈ సందర్భంగా ప్రధాన వేద ఆశీర్వచనం అనంతరం స్వామి వారి ప్రసాదం అంద జేసిన ఆలయ ఈవో భాస్కరరావు.నాయకులు పాల్గొన్నారు.

# శోభయమానంగా గణేష్ నిమజ్జనం





**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 15:** వినాయక చవితి పండుగ సందర్భంగా మఠంపల్లి మండల కేంద్రంలో గణేష్ యూత్ వారు ఏర్పాటు చేసిన కొలువైయున్న వినాయక ప్రతిమను తొమ్మిది రోజుల ప్రత్యేక పూజల అనంతరం ఆదివారం నిమజ్జన కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. మండపాల వద్ద భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. అనంతరం లడ్డు వేలంపాటను నిర్వహించగా ఓ భక్తుడు 30,000 రు.పాట పాడి కైవసం చేసుకున్నారు.స్వామి వారి లడ్డు దక్కించుకున్న వారిని కమిటీ సభ్యులు అభినందించి ఘనంగా సత్కరించారు. అనంతరం నిమజ్జనానికి తరలించారు. నిమజ్జన కార్యక్రమంతో ఏర్పాటు చేసిన చిన్నపాటి మైకులతో సాంస్కృ తిక కార్యక్రమాలలో యువత మహిళలు ఉత్సాహంగా డాన్సులు వేస్తూ బై బై గణేష అంటూ మట్టపల్లి కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మట్టి వినాయకుడిని పూజించాలి.

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), సెప్టెంబర్ 15,**
ఇతర రసాయనాలు కలిపిన వినాయక ప్రతిమలు కాకుండా పర్యావరణ పరిరక్షణకు భక్తులందరూ మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్టించి వాతావరణం కాలుష్యం కాకుండా జాగ్రత్తలు తీసుకొని వినాయక చవితి పండుగ జరుపుకున్నారని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.


ఆదివారం ఐటిడిఏ పి ఓ గృహంలో ప్రతిష్టించిన మట్టి వినాయక ప్రతిమను తొమ్మిది రోజులు పూజలు జరిపి తన సతీమణితో కలిసి గోదావరిలో వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. నిమజ్జనం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మట్టి వినాయకుడిని పూజించారని, ఐటీడీఏ నివాస గృహాలు కూడా మట్టి విగ్రహంనే ప్రతిష్టించి పూజలు జరుపుతున్నారని అన్నారు. వచ్చే సంవత్సరం వినాయక చవితి పండక్కు భద్రాచలం లోని అందరూ మట్టి వినాయకుడు విగ్రహాలనే ప్రతిష్టించి వాతావరణం కాలుష్యం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇతర రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమల తో వాతావరణం కాలుష్యం అవడం వలన ప్రజలు అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ పరిరక్షణకు అవగాహన కల్పించే రోటరీ క్లబ్ వాళ్ల సూచనలను ప్రజలు



అర్థం చేసుకొని ఎక్కువ శాతం మట్టి ప్రతిమలని పూజించారని, అలాగే స్వచ్ఛంద సంస్థలు ప్రజలందరికీ మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారని ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. గోదావరి వరదలు హెచ్చు తగ్గులుగా వస్తున్నందున గోదావరిలో నిమజ్జనం చేయడానికి వచ్చే భక్తులు రెవెన్యూ పోలీస్ శాఖ మరియు ఫైర్ సిబ్బంది సూచనల మేరకు తొందర పడకుండా నిదానంగా వినాయకుని ప్రతిమలను గోదావరిలో నిమజ్జనం చేయాలని, నిమజ్జనం చేసేటప్పుడు సెల్ఫీలు దిగడం, బాణాసంచా కాల్చడం, మద్యం సేవించడం, డీజే సౌండ్ సిస్టం లాంటివి నిషేధించినందున అధికారుల సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో వినాయక ప్రతిమలను నిమజ్జనం చేసి సురక్షితంగా ఇండ్లకు చేరాలని ఆయన అన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, రెవెన్యూ, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు అన్ని జాగ్రత్తలు తీసుకున్నందున, వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగే విధంగా ప్రజలు వారికి సహకరించాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్పీ అంకిత కుమార్ సంక్వార్, ఇరిగేషన్ శాఖ ఏఈ వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో సుదర్శన నారసింహ హెూమం



**సీకే న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) సెప్టెంబర్ 15:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి. దివ్యక్షేత్రంలో నిత్య సంద ర్శన నారసంహ హెూమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఆలయ మొదటి ప్రాకార మండపంలో విష్వక్సేనారాధన. పుణ్యా హవాచనం నిర్వహించి అగ్ని ప్రతిష్ఠ గావించారు. అనంతరం సుదర్శన నార సింహుడిని కొలుస్తూ 108 సుదర్శన శతకాలను పఠిస్తూ పూర్ణాహుతి జరిపారు. భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

## ఘనంగా గణనాధుని శోభాయాత్ర



**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 15 :**మండలంలోని కొలనుపాక ఐస్క్రీం కంపెనీ వీధిలో ఏర్పాటుచేసిన గణనాధుని నిమగ్నణం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కోలాటం, సాంస్కృతిక నృత్యాలతో ప్రదర్శనలు చేయగా పలువురు ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీ నరసింహ స్వామి వారికి నిత్య కళ్యాణం



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 15:** శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు ఆదివారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజినేయచార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది.

## ఇది ప్రకృతి వైపరీత్యం



- భారీ వర్షాలతో గండ్లు పడిన సాగర్ ఎడమ కాలవను పరిశీలించిన
- మంత్రి ఉత్తమ్



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) సెప్టెంబర్ 15:**భారీ వర్షాలతో గండు పడిన సాగర్ ఎడమ కాలువకు జరుగుతున్న పరమత్తులను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ
ఇది ప్రకృతి వైపరీత్యామని
ఈ విపత్తుకు రాష్ట్రానికి జరిగిన నష్టం 10,300 కోట్లు అని కేంద్ర ప్రభుత్వ సహాయం కోరినామని
జరిగిన నష్టం వివరాలను కేంద్రానికి నివేదించామని
కేంద్రం సహాయం కోసం ఎదురు చూడకుండా నష్ట నివారణ చర్యలు చేపట్టినామని
విపత్తు సంభవించిన రోజు నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలతో సహా అందరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూన్నామని
భారీ నుండి అతి భారీగా కురిసిన వర్షాలతో ఖమ్మం,సూర్యాపేట జిల్లాలోని కోదాడ హుజుర్నగర్ ప్రాంతాలలో భారీ నష్టం సంభవించిందని
కాగితంరామచంద్రాపురం వద్ద గండి పడిన సాగర్ ఎడమకాలువాను నెల రోజుల్లో పునరుద్దరిస్తామని
రేయింబవళ్లు పని చేసేందుకు ఏజెన్సీ ముందుకు వచ్చిందని
ఇది అత్యయక పరిస్థితిగా గుర్తించినందుకే పనులు వేగవంతం చేస్తున్నామని
రాత్రుళ్ళు పనులకు ఆటంకం ఏర్పడకుండా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేశామని
సంఘటన జరిగాక ఇక్కడికి నేను రావడం ఇది రెండోసారి
వారంలోపు ఈ కాలువలో నీళ్లు పారుతాయని
రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో పని చేస్తుందని
రైతాంగం నష్టపోకూడదు అన్నదే ప్రభుత్వ సంకల్పమని
పంటనష్టం జరగకూడదన్నా భావం తోటే స్వయంగా పరిశీలన చేస్తున్నామని
రాష్ట్ర వ్యాప్తంగా 773 చోట్ల చెరువులు కాలువలకు గండ్లు పడ్డాయని
కొన్ని చోట్ల పంప్ హౌజ్ లు ముంపునకు గురయ్యాయని
గండ్లు పడిన చెరువుల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేస్తామని
హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలో బురుగ్గడ్డ నల్లచెరువు,చౌటపల్లి, మఠం పల్లి చెరువు,నాగులచెరువు లతో పాటు కోదాడ నియోజకవర్గంలోని నారాయణ పురం చెరువులను పునరిద్ధరిస్తామని
కోదాడ నియోజకవర్గ పరిధిలోని ఆర్లగూడెం గ్రామములోని రెడ్లకుంట మేజర్,హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని ముక్త్యాల బ్రాంచ్ మేజర్ కెనాల్ ల పునరుద్ధరణ పనులను వేగవంతం చేస్తున్నామని
వరదలతో నష్టపోయిన పంటలకు తగిన పరిహారం అందిస్తామని
ఇళ్ళు కూలిపోయిన వారికీ ఇందిరమ్మ ఇళ్ళు నిర్మిస్తామని
వరదల్లో ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలకు ఐదు లక్షల పరిహారం అందించడం జరిగిందని అన్నారు.



## సుంకిశాల గ్రామంలో వినాయకుని దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించిన. ఇంజమూరి జంగయ్య పవిత్ర వారి కుటుంబ సభ్యులు.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 15.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో వినాయక మండపం దగ్గర గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇంజమూరి జంగయ్య పవిత్ర వారి కుటుంబ సభ్యులు పాల్గొని.
అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
విగ్రహ దాతలు మొగిలిపాక చిన్న ఎల్ల స్వామి హేమలత వారి కుటుంబ సభ్యులు విగ్నేశ్వర మహారాజుకి ప్రత్యేక పూజలు నిర్వహించినారు.
వచ్చిన భక్తులకు భగవంతుని ప్రసాదం అందజేసినారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి పైళ్ల సంధ్యారాణి ఉపేందర్ రెడ్డి. మాజీ సర్పంచ్ మొగిలిపాక నరసింహ. యూత్ సభ్యులు యువకులు గ్రామ పెద్దలు బాలకృష్ణ ఉప్పలయ్య జంగయ్య రామకృష్ణ స్వామి వెంకటరెడ్డి అశోక్ భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ కు మరియు గురుకుల బాలికల పాఠశాల విద్యాకమిటీ అధ్యక్షులకు ఘన సన్మానం...



**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 15:**కొలనుపాక గ్రామము లో ఇటీవల మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నిక అయిన మోతే మైసయ్య కు మరియు ఆలేరు గురుకుల బాలికల పాఠశాల విద్యాకమిటీ అధ్యక్షుడి గా ఎన్నిక అయినా మోత్కూరి ఐలయ్య కు ఆదివారం నాడు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ గంధమల అశోక్ మరియు తాజా మాజీ ఎంపీటీసి ఆరె ప్రశాంత్ మరియు ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుర్రాల బాలకృష్ణ మరియు చాడ రాజు,మామిడాల కిరణ్,మామిడాల సాగర్,నమిలె రాజయ్య , కంపరాజు వేంకటేశ్వర రాజు,మామిడాల జెన్నయ్య గౌడ సిద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు హార్థిక శు భాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 15:**హైదరాబాద్ గాంధీ భవన్ లో ఆదివారం మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలసి పుష్పగుచ్ఛం అందజేసి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి%౦% బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరింత కృషి చేస్తారని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.

## ఉప్పరి సత్యన్న కుటుంబానికి భరత్ కుమార్ రెడ్డి 5వేల ఆర్థిక సాయం



**పెబ్బేరు సెప్టెంబర్15 (సి కే న్యూస్)**గత వారం క్రితం అనారోగ్యంతో అలేటి ఉప్పరి సుభద్రమ్మ చనిపోవడంతో మానవతా దృక్పథంతో స్పందించి వారి కుటుంబానికి వీరంపేట భరత్ కుమార్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,నాజా జిల్లా అధ్యక్షులు మందడి చిరంజీవి,కావలి పెంటయ్య, ఉప్పరి రఘు,బాపన్ పల్లి వీరన్న, పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయండి




- రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), సెప్టెంబర్ 15,**అనునిత్యం పాత్రికేయుల సమస్యల పై నిర్విరామంగా కృషి చేస్తున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టిడబ్ల్యూజేఎఫ్) సంఘాన్ని పాత్రికేయులంతా సమిష్టిగా కృషి చేసి బలోపేతం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పిలుపునిచ్చారు. ఆదివారం భద్రాచలం పట్టణంలోని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆ సంఘ సమావేశం జిల్లా కార్యదర్శి గుండెబోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి అనిల్ రెడ్డి మాట్లాడుతూ పాత్రికేయులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న టిడబ్ల్యూజేఎఫ్ పాత్రికేయుల సంఘం నేతృత్వంలో అక్టోబర్ 26, 27 తేదీలలో జర్నలిస్టులకు వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న పాత్రికేయులు అందరూ ఈ శిక్షణా తరగతులను సద్వినియోగ పరచుకొని వృత్తి శిక్షణ నైపుణ్యాన్ని పొందాలని ఆయన కోరారు. ఈనెల 28, 29, 30 తేదీలలో ఉత్తరప్రదేశ్ లోని మధుర ( బృందావనం)లో ఐఎఫ్ డబ్ల్యూజే నేతృత్వంలో జరిగే జాతీయ మహాసభలకు టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు విధిగా హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిలర్ నెంబర్ చిర్రా శ్రీనివాస్ గౌడ్, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పూదోట సూరిబాబు, కోశాధికారి దొడ్డి హరినాగవర్మ, ఉపాధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, రాష్ట్ర కమిటీ సభ్యులు వెలమ రాజేందర్, జిల్లా నాయకులు రాధాకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కులవివక్షతతో సామూహిక దాడి జరిగిన మాదిగ గోవిందమ్మను పరామర్శించిన....

● మానవ హక్కుల వేదిక ఏపీ రాష్ట్ర అధ్యక్షులు,



ఎమ్మిగనూరు టౌన్,సి కే న్యూస్ కులవివక్షతతో సామూహిక దాడి చేసిన దళిత గోవిందమ్మను ఆదివారం మానవ హక్కుల వేదిక ఏపీ రాష్ట్ర అధ్యక్షులు యూజీ శ్రీనివాసులు, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి దేవేంద్ర బాబు, జిల్లా అధ్యక్షులు ఉరుకుందప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు తిక్కయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు తాస్లిమా, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న, మాల మహానాడు డివిజన్ నాయకులు బుడుమెద్దుల రవిచంద్ర, మాల మహానాడు తాలూకా అధ్యక్షులు ఎద్దుల. చెన్నయ్య, భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ప్రసాద్, ఐఎఫ్ టీయూ రాష్ట్ర కార్యదర్శి నరసన్న, భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి బి. ఏసేబు, ఐఎఫ్ టీయూ జిల్లా కార్యదర్శి అనిఫ్, పిఓఎల్ జిల్లా కార్యదర్శి కే. చిన్న ప్రసాద్, పిడిఎస్ యూ రవి లు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం కు స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినా మహిళలకు రక్షణ లేకపోవడం సిగ్గుచేటని, మహాత్మా గాంధీ జాతిపిత అర్ద రాత్రి మహిళా తిరిగిన రోజు మనకు స్వాతంత్ర వచ్చినట్లు అని అన్నారు. కానీ ఎప్పటికి కుల వివక్షత చూడటం నిందితులను వెంటనే అరెస్ట్ చేసిని వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# కుల వివక్షతతో దాడికి గురైన గోవిందమ్మకు న్యాయం జరగాలి..


● ఆంధ్రప్రదేశ్ ఎరుకల సేవా సంఘం,



ఎమ్మిగనూరు టౌన్, సి కే న్యూస్ స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటుతున్న నేటికీ ఎక్కడో ఒకచోట కులవివక్షతతో దళితుల పైన గిరిజనుల పైన దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ ఎరుకల సేవా సంఘం కమిటీ సభ్యులు ఎరుకల పెద్ద సుంకన్న, ఎరుకల రాముడు, ఎరుకల నాగన్న, ఎరుకల బంగ్లా సుంకన్న, ఎరుకల చంద్ర లు పేర్కొన్నారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఎరుకల సేవా సంఘం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశం వారు మాట్లాడుతూ మనకు కావలసింది కులం కాదు,మానవత్వం అని తెలుసుకుని మనం మనుషులం అని గుర్తించిన రోజే మానవ జాతికి ఓ సార్ధకత అన్నారు. ప్రేమ వివాహం విషయంలో దళిత మహిళ గోవిందమ్మ పై జరిగిన దాడిని పూర్తిగా ఖండిస్తున్నామని,దళిత మహిళ గోవిందమ్మకు న్యాయం జరగాలని, ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ ఎస్టీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని,అప్పుడే కులవివక్షతతో దాడులకు పాల్పడేవారికి తగిన గుణపాఠం అవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎరుకల పెద్ద సుంకన్న,ఎరుకల రాముడు ఎరుకల నాగన్న, ఎరుకల బంగ్లా సుంకన్న, ఎరుకల చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేసిన.. వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి బుట్టా రేణుక.



ఎమ్మిగనూరు టౌన్, సి కే న్యూస్ బుట్టా ఫౌండేషన్ ద్వారా మెరిట్ విద్యార్థి అయిన ఎమ్మిగనూరు నియోజకవర్గం,గోనెగండ్ల మండలం, ఐరన్ బండ గ్రామానికి చెందిన పి.పాండురంగ కు "లా "ఫీజు 15000/- రూపాయలను వైయస్ఆర్ సిపి ఎమ్మిగనూరు నియోజవర్గ ఇంచార్జి బుట్టా రేణుక అందజేశారు.ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులు మెరిట్ సాధించి,చదవలేని అనేక మంది విద్యార్థులకు ఫీజులు కట్టి ఉన్నత చదువులు చదవడానికి బుట్టా ఫౌండేషన్ ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.

# వారంలోపు సాగర్ కాలువ లో నీళ్లు పారుతాయి







**రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో పని చేస్తుంది**
**నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) సెప్టెంబర్ 15:కోదాడ మండలం ఆర్లగూడెం గ్రామంలోనీ రెడ్ల కుంట గండినీ వారం రోజుల్లో పుడుస్తామని సాగర్ ఎడమ కాలవను వారో రోజుల్లో పునరుద్ధరిస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం భారీ వర్షాలతో గండు పడిన సాగర ఎడమ కాలువకు జరుగుతున్న మరమ్మత్తులను మంత్రి ఉత్తమ్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ

ప్రకృతి విలయ తండవం చేసి వైపరీత్యం సంభవించినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆఘమేఘాల మీద స్పందించిందని ఈ తరహాలో ఇంతగా స్పంధించి నష్టనివారణతో పాటు సహాయక చర్యలు చేపట్టిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని ఆయన అన్నారు.

ఇంతకు ముందెన్నడూ ఈ తరహాలో సకాలంలో స్పందించిన ప్రభుత్వమేది లేదన్నారు.

భారీ నుండి అతి భారీ వర్షాలతో ఖమ్మం జిల్లాతో పాటు సూర్యాపేట జిల్లా హుజుర్నగర్, కోదాడ లలో భారీ నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా కాలువలు,చెరువులు కలిపి మొత్తం 773 చోట్ల గుండ్లు పడడంతో పాటు దెబ్బ తిన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నేత గణేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

సికే న్యూస్( సంపత్)సెప్టెంబర్15:యాదగిరిగుట్ట మండల యువజన కాంగ్రెస్ నాయకుడు డొంకెన గణేష్ గౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు,స్నేహితుల శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బేతి గోపాల్,డొంకెన బాలరాజ్,జర్నలిస్ట్ మీస వెంకటేశం,కట్కం జ్ఞానేశ్వర్,బింగి శివానంద్, దుబ్బాసి కుమారస్వామి, డొంకెన మహేందర్ గౌడ్,సీత భరత్ తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి యాదగిరిగుట్టలో మున్సిపల్



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ సమీపంలో ఉన్న చాకలిగిద్ద చెరువు వద్ గణనాధుల నిమజ్జనానికి ఏర్పాట్లను పరిశీలించి గణనాదుల నిమజ్జనా కార్యక్రమాలను దగ్గరుండి చేపించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్.



సి కె న్యూస్ యాదగిరిగుట్ట ( మధు) సెప్టెంబర్ 15. మన యాదాద్రి ఆలేరు ముద్దుబిడ్డ ఆలేరు.ఎమ్మెల్యే ప్రభుత్వ విప్. శ్రీ బీర్ల ఐలయ్య ఆదేశానుసారం పట్టణంలో ఏర్పాట్లు చేస్తున్న సిబ్బందికి తో కలసి గణేష్ నిమజ్జనం లో పాల్గొని ఎలాంటి అపశృతులు కలగకుండా సిబ్బంది,పోలీస్,ఫైర్ డిపార్ట్మెంట్,,మరియు హెల్తు డిపార్ట్మెంట్,,అందరూ అప్రమత్తంగా ఉండాలని నిమజ్జనం చేసే ప్రాంతంలో లైటింగ్,ఏర్పాటు మరియు క్రేన్ ఏర్పాటు చేసి వినాయకుల నిమజ్జనాలను చెపిస్తూ ఎక్కువగా వినాయకులు నిమజ్జనం అయ్యే 15.16.17.18.19.తేదీలలో తప్పనిసరిగా క్రేన్.ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్. ఈ యొక్క కార్యక్రమంలో,నలుగురు ఫైర్ పోలీస్,మరియు మున్సిపల్ %వాఆ% కిరణ్ బాబు, అదేవిధంగా మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శశాంక్ ఎంక్లేవ్ కాలనీలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేడ్చల్ జిల్లా బిజెపి పార్టీ ,అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సి కే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని శశాంక్ ఎంక్లెవ్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా బిజెపి పార్టీ అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్ (మదర్ హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ చైర్మన్)రావడం జరిగింది. వారు పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ భావి భారత పౌరులే మన ఈ నేటితరం బాలలు, మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే విధంగా కూచిపూడి నాట్యం,సంగీతం వీణా,వాయిద్యాలతో వారి నైపుణ్యాన్ని కనబరచడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.. ఈ విధంగా పిల్లల్ని ప్రోత్సహిస్తున్నటువంటి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.. అలాగే పిల్లలు మరింత ఉత్సాహంగా ముందు ముందు మరెన్నో కార్యక్రమాలలో పాల్గొనాలని వారికి జ్ఞాపికలు అందజేసి పిల్లలందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో శశాంక్ కాలనీ కార్యవర్గ సభ్యులు మరియు వినాయక కమిటీ సభ్యులు తోట నరేష్ పటేల్ , ప్రొఫెసర్ జి .వెంకట రామయ్య, బి వి వి ఎస్ ఎస్ ప్రసాద్ , గుడె లలిత్ కుమార్ , మల్లికార్జున్ రావు ,శ్రీనాథ్ శర్మ, పూర్ణచందర్ ,వెంకటేశ్వరరావు ,నాగార్జున వెంకట చారి, అనిల్ కుమార్ ,సుధాకర్ , రామ్మోహన్ రావు , శ్రీనివాస్ , విద్యాసాగర్ రెడ్డి , సుబ్రహ్మణ్యం శర్మ , కటియార్ మరియు తదితరులు కాలనీవాసులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# రాజమౌళి కాన్సెప్ట్ అదిరింది..వందల ఏళ్ల క్రితం స్టోరీతో మహేష్ బాబు సినిమా!





ప్రస్తుతం ఇండియా నుండి వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ అండ్ హైపుడ్ మూవీ ఏదైనా ఉందంటే అది మహేష్ బాబు రాజమౌళి( కాంబోలో వస్తున్న మూవీ (SSRMB29) అని చెప్పాలి. మూవీ ప్రకటన తప్ప ఇప్పటివరకు ఒక్క అప్డేట్ కూడా రాకపోయినా..ఇండియన్ సినీ ఫ్యాన్స్ వేరే లెవెల్ లో ఎక్స్పెక్టేషన్స్ పెట్టుకున్నారు. ఎంతలా అంటే..

టాలీవుడ్ సినీ చరిత్రలో అపజయం లేని డైరెక్టర్‌గా చెరగని ముద్ర వేశారు దర్శక ధీరుడు రాజమౌళి. అలాగే ప్రతి ఒక్కరి కలల రాజకుమారుడిగా గుర్తింపు పొందారు మహేష్ బాబు. దీంతో వీరిద్దరి ప్రాజెక్ట్ పై చిన్న న్యూస్ తెలిసిన చాలు..అది మాకు ఎంతో సంతోషం అంటూ సినీ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే మహేష్ న్యూ లుక్స్ తో కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. లాంగ్ హెయిర్, ఫుల్ గడ్డంతో తాజాగా కూడా హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ లో సూపర్ స్టార్ తళుక్కుమన్నారు.

తాజా సమాచారం ప్రకారం..SSRMB29 ఈ నెల సెప్టెంబర్ లాస్ట్ వీక్ నుండి యూనిట్ సభ్యులు అందరు వర్క్ షాప్ లో పాల్గొంటారని టాక్. డిసెంబరు నుండి పక్కాగా రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఫస్ట్ షెడ్యూల్ ను విదేశాల్లో మొదలెట్టనున్నారు. ఫారిన్ లోని అడవులలో భారీ చేజింగ్ సిక్వెన్స్ ను షూట్ చేయనున్నారు.

హై-వోల్టేజ్ యాక్షన్ అండ్ అడ్వెంచరస్ ఎంటర్టైనర్ గా రానున్న ఈ సినిమా కథ గురించి ఓ సాలిడ్ న్యూస్ చక్కర్లు కొడుతుంది. ఈ మూవీ 18వ శతాబ్దపు బ్యాక్ డ్రాప్ తో పీరియాడిక్ డ్రామాగా మూవీ రూపొందనుందని సినీ ఇండస్ట్రీలో జోరు ప్రచారం సాగుతోంది. అందుకు తగ్గట్లుగా నటీనటుల మేకోవర్స్‌ని వందల ఏళ్ల నాటి గిరిజన జాతికి చెందిన ఓ తెగ లుక్స్ వచ్చేలా ప్లాన్ చేస్తున్నారట జక్కన్న. త్వరలో ఈ మేకోవర్‌కి సంబంధించిన పనులు పూర్తవ్వగానే..అక్టోబరు 10న రాజమౌళి బర్త్ డే స్పెషల్ గా ఒక ప్రెస్ మీట్ పెట్టి SSRMB29 నుండి అప్డేట్ ఇవ్వనున్నారని రానున్నట్లు టాక్. ఆపై అనువైన ప్రదేశాల్లో షూటింగ్ స్టార్ట్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. భారీ అంచనాలతో వస్తోన్న ఈ మూవీని నిర్మాత కె.ఎల్. నారాయణ రూ.1000 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. అందుకు తగ్గట్టుగానే హాలీవుడ్ టెక్నీషియన్స్ ను ఇందులో భాగం చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో మహేష్ బాబుకు జోడీగా ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ నటించనుందని తెలుస్తోంది. రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ కథ అందిస్తుండగా..కీరవాణి మ్యూజిక్ సమకూరుస్తున్నారు.



ఇటీవల జరిగిన ఈవెంట్‌లో చిత్రాంగద సింగ్ ఎరుపు రంగులో కాలిపోయిం ది



అలయ ఎఫ్ స్టైలిష్ ఇన్‌స్టాగ్రామ్ ఫోటోలు

# తెలుగు సినిమాలపై ఆసక్తి చూపించని భామ..!



మలయాళ భామ మాళవిక మోహనన్ తెలుగు సినిమాల మీద ఆసక్తి చూపించట్లేదా అంటే అవుననే అంటున్నాయి ఇండస్ట్రీ వర్గాలు. మలయాళంలో కెరీర్ మొదలు పెట్టి తమిళ, కన్నడ సినిమాల్లో చేస్తున్న ఈ అమ్మడు తెలుగులో మొదటి అవకాశం ప్రభాస్ మూవీ అందుకుంది. మారుతి డైరెక్షన్ లో వస్తున్న ఈ ప్రాజెక్ట్ లో మాళవిక మోహనన్ కూడా స్పెషల్ ఎట్రాక్షన్ కానుంది. అయితే తెలుగులో డైరెక్ట్ గా సినిమాలు చేయకపోయినా ఆమె నటించిన సినిమాలు డబ్ అయ్యి తెలుగులో రిలీజ్ అయ్యాయి. అలా తెలుగు ఆడియన్స్ కు దగ్గరైంది మాళవిక. ప్రభాస్ సినిమాతో పాటు కోలీవుడ్ లో విక్రం హీరోగా వస్తున్న తంగలాన్ సినిమాలో కూడా అమ్మడు నటిస్తుంది. రీసెంట్ గా రిలీజైన తంగలాన్ టీజర్ లో మాళవిక లుక్ చూసి ఆమె ఫ్యాన్స్ షాక్ అయ్యారు. ఫోటో షూట్ లో తన గ్లామర్ తో మెప్పిస్తూ వచ్చిన మాళవిక తంగలాన్ లో డీ గ్లామర్ రోల్ లో సర్ ప్రైజ్ చేస్తుంది. ప్రభాస్ సినిమాలో నటిస్తుందని తెలిసి టాలీవుడ్ దర్శక నిర్మాతలు ఆమెకు అవకాశాలు ఇస్తా అంటున్నా మాళవిక మాత్రం నో అనేస్తుందట. ప్రభాస్ సినిమా రిలీజ్ అయ్యాక చేస్తా అని కొందరికి చెబుతుంటే.. రెమ్యునరేషన్ ఎక్కువ డిమాండ్ చేస్తుందని టాక్. తెలుగులో పాన్ ఇండియా సినిమాల మీద అమ్మడి ఫోకస్ ఉందని తెలుస్తుంది. అందుకే మాళవిక మరో తెలుగు సినిమాకు సైన్ చేయలేదు. ప్రభాస్ సినిమా రిలీజ్ అయ్యాకే నెక్స్ట్ తెలుగు సినిమా చేయాలి అప్పుడైతేనే తన రేంజ్ కి తగిన ఛాన్స్ వస్తుందని భావిస్తుంది మాళవిక. సినిమాలు ఎలా ఉన్నా అమ్మడు ఫోటో షూట్స్ మాత్రం నెక్స్ట్ లెవెల్ లో ఉంటున్నాయి. సౌత్ లో సోషల్ మీడియా ఫాలోయింగ్ లో అదరగొట్టే భామల్లో మాళవిక మోహనన్ ఒకరు. అయితే ఫోటో షూట్స్ మాత్రమే కాదు సినిమాలతో కూడా తన సత్తా చాటాలని కోరుతున్నారు ఆమె ఫాలోవర్స్. మిగతా భామలంతా కూడా తెలుగులో ఛాన్స్ లు వస్తే బాగుంటుందని కోరుతుంటే మాళవిక మాత్రం ఇక్కడ దర్శక నిర్మాతలు ఆమె వెంట పడుతున్నా సరే కాదని చెప్పేస్తుంది. ప్రభాస్ సినిమా మీదే తన ఆశలన్నీ పెట్టుకున్న మాళవిక ఆ సినిమాతో తన కెరీర్ గ్రాఫ్ పెంచుకుంటుందా లేదా అన్నది చూడాలి. స్టార్ హీరోయిన్ మెటీరియల్ అయినా అమ్మడు వచ్చిన అవకాశాలను కాదని చెప్పడం వల్లే రేసులో మాళవిక వెనుకబడి ఉందని చెప్పుకుంటున్నారు.